www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -133 గురువారం 27 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# జాతీయ రహదారిపై మృత్యుమృదంగం

ఆరుగురి దుర్మరణం

**కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేటు బస్సు..**

**ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు**

**మరో 20 మందికి తీవ్ర గాయాలు.. కొందరి పరిస్థితి విషమం**

**హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తుండగా ఘటన**




**సూర్యాపేటఆగస్టు 26(ప్రజావినికిడి):**
సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. **మిగతా 2లో...**



# నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు

**105 మంది భారతీయులు సహా 384 మంది పర్యాటకులు గల్లంతు**

**సహాయక చర్యలు ముమ్మరం**

**నేపాల్ ప్రధానితో ఫోన్ లో మాట్లాడిన మోదీ, సాయానికి సిద్ధమని ప్రకటన**



**ఢిల్లీ ఆగస్టు 26(ప్రజావినికిడి):**
పొరుగు దేశం నేపాల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. రసువా ప్రాంతంలోని భోటే కోశీ నదిలో బుధవారం ఆకస్మికంగా సంభవించిన వరదల కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. ఈ విపత్కర పరిస్థితుల్లో **మిగతా 2లో...**



# మత్స్యకారులు క్షేమం

**గల్లంతైన మత్స్యకారులు సురక్షితం: మంత్రి అచ్చెన్నాయుడు**


**బంగాళాఖాతంలో గల్లంతైన ఏపీ మత్స్యకారుల ఆచూకీ లభ్యం**

**పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా ఉన్న ఏడుగురు జాలర్లు**

**బోటులో సాంకేతిక లోపంతో తీరానికి కొట్టుకుపోయిన వైనం**

**వారిని స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వ ఏర్పాట్లు**

**అమరావతి, ఆగస్టు 26(ప్రజావినికిడి):**
బంగాళాఖాతంలో ఈ నెల ప్రారంభంలో గల్లంతైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ లభ్యమైందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం ప్రకటించారు. వారంతా సురక్షితంగా ఉన్నారని, దీంతో వారి కుటుంబసభ్యులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారని తెలిపారు. **మిగతా 2లో...**



# ‘భారత్ ధర్మశాల కాదు’

**: 2047కు అమిత్ షా భారీ భద్రతా బ్లూప్రింట్**

**2047 అభివృద్ధి లక్ష్యానికి అంతర్గత భద్రత కీలకమని అమిత్ షా వ్యాఖ్య**

**చొరబాట్లు, ఉగ్రవాదం, డ్రగ్స్‌పై ముందస్తు చర్యలకు పిలుపు**

**అక్రమ చొరబాట్ల నుంచి దేశాన్ని విముక్తం చేయడమే లక్ష్యమని వెల్లడి**

**‘భారత్ ధర్మశాల కాదు’ అంటూ అక్రమ వలసదారులపై తీవ్ర వ్యాఖ్యలు**

**కొత్త క్రిమినల్ చట్టాల పూర్తి అమలుకు ఏడాది గడువు లక్ష్యం**

**ఢిల్లీ ఆగస్టు 26(ప్రజావినికిడి):**
2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యానికి పటిష్ఠ అంతర్గత భద్రతే పునాది అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, భవిష్యత్ భద్రతా సవాళ్లపై ఇప్పటి నుంచే ముందస్తు వ్యూహాలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. **మిగతా 2లో...**

# రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది

**కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందన్న హరీశ్**

**పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను అమ్మేస్తున్నారని ఆరోపణ**



**హైదరాబాద్,ఆగస్టు 26(ప్రజావినికిడి):**
నాడు కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమ కేంద్రంగా సాగితే, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన భూముల వ్యాపారం కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని**మిగతా 2లో...**

# కెఎన్ఎస్ యూతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంఓయూ

**మంత్రి వాకిటి శ్రీహరికి సీఎం అభినందనలు**



**హైదరాబాద్ఆగస్టు 26(ప్రజావినికిడి):**
యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ప్రపంచంలోనే అత్యున్నత పని తీరు కలిగిన క్రీడలకు ప్రముఖ సంస్థల్లో ఒకటైన కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ (కెఎన్ఎస్ యూ) తో ఎంఓయూ కుదుర్చుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గతంలో తన దక్షిణ కొరియా పర్యటనలో కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ **మిగతా 2లో...**

# ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

**భట్టితో కొండా మురళి, రాజగోపాల్ భేటీ**

**మామూలుగానే కలిశామని వ్యాఖ్యలు**

**సుష్మిత వ్యాఖ్యలతో సంబంధం లేదన్న కొండా మురళి**



# జనవరి 1 నుంచి ‘సంజీవని’

**కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ**

**ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం**

**వైద్యారోగ్యం, సంజీవనిపై సమీక్షలో చంద్రబాబు**



**అమరావతి,ఆగస్టు 26(ప్రజావినికిడి):**
వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన ‘సంజీవని ప్రాజెక్టు’ను జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా ‘సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ‘సంజీవని**మిగతా 2లో...**



# తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్

**అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం భట్టి**

**ప్రజాభవన్‌లో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష**



**హైదరాబాద్,ఆగస్టు 26(ప్రజావినికిడి):**
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026-ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ**మిగతా 2లో...**

# జనవరి 1 నుంచి 'సంజీవని'

మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్ట్'పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు.

సమీక్షలో సీఎం మాట్లాడుతూ...'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్థవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.' అని చెప్పారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడించారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయరహదారిపై మృత్యుమృదంగం

మొదటిపేజీ తరువాయి

ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మృతి చెందిన వారు ఎన్టీఆర్ జిల్లా తేలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (29), నాగేంద్రబాబు (21), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో.. ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్రమత్తులో ఉన్న ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం పట్ల క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యతగా బస్సుల యాజమాన్యం వ్యవహరించాలని సూచించారు.

### బస్సు ప్రమాద ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి

**అధికారులతో ఆరా తీసిన పవన్ కళ్యాణ్**

**క్షతగాత్రకుల మెరుగైన వైద్యం అందించాలన్న లోకేశ్**

**భద్రతా ప్రమాణాలపై మంత్రి మండిపల్లి సమీక్ష**

సూర్యాపేట జిల్లాలోని కోదాడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడం బాధాకరమని తెలిపారు. ఈ ఘటనకు గల కారణాలను అధికారుల ద్వారా పవన్ తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో మరో 11 మంది తీవ్రంగా గాయపడగా, నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర అధికారులతో ఏపీ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడంపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారికి నివాళులు అర్పిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడంపై ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల భద్రతా ప్రమాణాలు, డ్రైవర్ల అప్రమత్తత విషయంలో రాజీ పడకూడదని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించేలా అధికారులు మరింత కఠినంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రయాణికుల భద్రతే అత్యంత ప్రాధాన్యంగా అన్ని బస్సుల యాజమాన్యం, డ్రైవర్లు వ్యవహరించాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ఈ బస్సు ప్రమాదంపై ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. డీసీఎం కంటైనర్‌ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొనడంతో ఆరుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నుంచి ఏలూరు వస్తుండగా ఈ బస్సు ప్రమాదానికి గురైంది. సూర్యాపేట పోలీసులతో ఏలూరు పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారు. మృతులు, క్షతగాత్రులు వివరాల కోసం అధికారులు ఆరా తీస్తున్నారు.

# మత్స్యకారులు క్షేమం

మొదటిపేజీ తరువాయి

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఓడలరేవుకు చెందిన ఏడుగురు మత్స్యకారులు ఆగస్టు 3న సముద్రంలోకి వేటకు వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం వారు ఆగస్టు 12 నాటికి తిరిగి తీరానికి చేరుకోవాల్సి ఉంది. అయితే, గడువు దాటినా వారి నుంచి ఎలాంటి సమాచారం అందకపోవడంతో కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో వెంటనే గాలింపు చర్యలు ప్రారంభమయ్యాయి. మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించిన వివరాల ప్రకారం, మత్స్యకారులు ప్రయాణిస్తున్న బోటులో సాంకేతిక లోపం తలెత్తడంతో అది పశ్చిమ బెంగాల్ తీరానికి కొట్టుకుపోయింది. అక్కడి అధికారుల ద్వారా సమాచారం అందుకున్న ఏపీ అధికారులు, బోటు యజమాని సోదరుడైన భవానీ ప్రసాద్‌తో మాట్లాడి మత్స్యకారులంతా క్షేమంగా ఉన్నట్లు ధ్రువీకరించుకున్నారు. వారిని సురక్షితంగా స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, అధికారుల బృందాన్ని వెంటనే పశ్చిమ బెంగాల్‌కు పంపాలని మంత్రి ఆదేశించారు. మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇండియన్ కోస్ట్ గార్డ్ (×జ+), నౌకాదళం, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ గాలింపు జరిపారు. మంగళవారం నాడు ఆపరేషన్‌ను మరింత ముమ్మరం చేసి, 15 కోస్ట్ గార్డ్ నౌకలు, నాలుగు హెలికాప్టర్లను రంగంలోకి దించారు. కోల్‌కతాలోని ఈస్టర్న్, నార్త్-ఈస్టర్న్ కమాండ్‌లను అప్రమత్తం చేయడంతో పాటు, మెరైన్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్ (వీ=జజ) పర్యవేక్షణలో ఎలక్ట్రానిక్ నిఘా కూడా కొనసాగించారు. అవసరమైతే సమాచారం లభించవచ్చనే ఉద్దేశంతో పొరుగు దేశాలైన మయన్మార్, బంగ్లాదేశ్ సముద్రయాన అధికారులను కూడా అప్రమత్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమష్టి కృషితోనే మత్స్యకారుల ఆచూకీని కనిపెట్టగలిగామని, ఈ ఆపరేషన్‌లో పాలుపంచుకున్న జిల్లా కలెక్టర్, కమిషనర్, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్, కోస్ట్ గార్డ్ సిబ్బందిని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు.

# ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

**భట్టితో కొండా మురళి, రాజగోపాల్ భేటీ**

**మామూలుగానే కలిశామని వ్యాఖ్యలు**

**సుష్మిత వ్యాఖ్యలతో సంబంధం లేదన్న కొండా మురళి**



**హైదరాబాద్, ఆగస్టు 26(ప్రజావినికిడి):**

కాంగ్రెస్‌లో రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నాయి. క్రమశిక్షణ కమిటీ నివేదిక అందిన తరవాత కొండామురళి రంగంలోకి దిగారు. నేరుగా ఆయన డిప్యూటి సిఎం భట్టిని కలిశారు. అయితే సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్‌ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త , ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పుడే వీరంతా ఎందుకు భేటీ అయ్యారన్నది చర్చ జరుగుతోంది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నా బిడ్డ ఎ÷-లాన్-ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసింది. ఎ÷-లాన్-బి ఏమిటో నాకు తెలియదు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడను' అని కొండా మురళి వ్యాఖ్యానించారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు. ఉత్తమ్ కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా వెళ్లిపోయారు. తాను సిఎంకు, పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది.

# కెఎన్‌ఎస్ యూతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంఓయూ

మొదటిపేజీ తరువాయి

అధ్యక్షులు మూన్ వోన్-జే తో సహా ఉన్నత ప్రతినిధి బృందాన్ని కలిశానని గుర్తు చేశారు. ప్రతిపాదిత యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, కెఎన్ ఎస్ యూమధ్య భాగస్వామ్యం కోసం తాము వివరంగా చర్చించినట్టు తెలిపారు. ఈ భాగస్వామ్యం ఇప్పుడు కేవలం ఒక ఎంఓయూ కంటే ఎక్కువ. ఇది తెలంగాణ క్రీడా ప్రతిభకు, అథ్లెట్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, హై-పెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్ లో ప్రపంచ ఉత్తమ విధానాలకు మధ్య ఒక వారధి అని ఆయన పేర్కొన్నారు.

కెఎన్ఎస్ యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు పారిస్ ఒలింపిక్స్ లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాలలో 16 పతకాలను అందించారు. అలాంటి శ్రేష్టమైన సంస్కృతిని తెలంగాణకు తీసుకురావాలని తాము కోరుకున్నట్టు ఆయన తెలిపారు. అలాంటి కార్యక్రమాన్ని ముందుకు నడిపించి, మన యువ అథ్లెట్లు ప్రపంచ క్రీడా శ్రేష్టత నుంచి నేర్చుకునేందుకు కొత్త మార్గాలను తెరిచిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులకు, స్పోర్ట్స్ యూనివర్సిటీకి అభినందనలు తెలిపారు. దీంతో మన గ్రామాలు, పట్టణాల నుండి ఒలింపిక్ పోడియం వరకు తెలంగాణ ఈ ప్రయాణానికి సిద్ధమవుతోందని చెప్పారు. భారత్ 2036 ఒలింపిక్స్ వైపు చూస్తున్న తరుణంలో, తెలంగాణ సిద్ధంగా ఉండాలని నిశ్చయించుకుందని స్పష్టం చేశారు. కేవలం ప్రపంచంలోని గొప్ప క్రీడా ఈవెంట్ కు ఆతిథ్యం ఇవ్వడానికి మాత్రమే కాదు, భారతదేశాన్ని గర్వపడేలా చేసే అథ్లెట్లను తయారు చేయడానికి కూడా నిశ్చయించుకున్నట్టు తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ) లో నిర్మించే స్పోర్ట్స్ హబ్ లో ఏర్పాటు చేస్తారని సీఎం తెలిపారు.

# నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు

మొదటిపేజీ తరువాయి

నేపాల్‌కు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బుధవారం నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. "ఈ కష్టకాలంలో నేపాల్ సోదర సోదరీమణులకు భారత ప్రజలు తోడుగా ఉంటారు. సహాయక చర్యల కోసం మన బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి" అని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. నేపాల్ టూరిజం బోర్డు (ఎన్టీబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, ఈ వరదల్లో మొత్తం 384 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వీరిలో 105 మంది భారతీయులు, 93 మంది నేపాల్ పౌరులు, మిగిలిన వారు విదేశీయులు ఉన్నారు. గల్లంతైన విదేశీయులలో యూకే, ఆస్ట్రేలియా, అమెరికా, మలేషియా, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ దేశాలకు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ సంఖ్య ప్రాథమికమైనదేనని, ట్రావెల్ ఏజెన్సీలు, స్థానిక అధికారులతో కలిసి వివరాలను ధ్రువీకరిస్తున్నామని ఎన్టీబీ స్పష్టం చేసింది. గల్లంతైన వారు తొమ్మిది వేర్వేరు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నేపాల్ పర్యటనకు వచ్చారని ప్రాథమిక సమాచారం. కాఠ్మండు టైమ్స్ కథనం ప్రకారం, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు నిర్ధారణ అయింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. సమాచారం లేదా సహాయం కోసం పర్యాటకులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేపాల్ టూరిజం బోర్డు పలు ఎమర్జెన్సీ నంబర్లను (1234, 1144, 9851289445) జారీ చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని పర్యాటకులు ఆందోళన చెందవద్దని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.

# 'భారత్ ధర్మశాల కాదు'

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో జరిగిన ఇంటెలిజెన్స్ బ్యూరో 'జాతీయ భద్రతా సదస్సు' ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. మరో 15 నుంచి 20 ఏళ్లలో ఎదురయ్యే భద్రతా సవాళ్లను ఇప్పటి నుంచే గుర్తించాలని అమిత్ షా సూచించారు. అవి పెద్ద సంక్షోభాలుగా మారకముందే తిప్పికొట్టే వ్యూహాలు సిద్ధం చేయాలని చెప్పారు. దేశంలో మూడు ప్రధాన అంతర్గత భద్రతా హాట్‌స్పాట్ల నుంచి ఎదురైన ముప్పులను సమర్థంగా అధిగమించామని పేర్కొన్నారు. సరిహద్దు భద్రతపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టిందని షా తెలిపారు. ఎనిమిది నెలలుగా అన్ని భూ సరిహద్దు రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపామని చెప్పారు. నాలుగు అంచెల సరిహద్దు భద్రతా ప్రణాళికను రాష్ట్రాలకు అందించామని వెల్లడించారు. "ఇది ధర్మశాల కాదు. ఈ దేశ పౌరులకు మాత్రమే ఇక్కడ నివసించే హక్కు ఉంది" అని షా వ్యాఖ్యానించారు. అక్రమ చొరబాటుదారులు జాతీయ భద్రత, ఆర్థిక స్థిరత్వం, జనాభా సమతుల్యతకు ముప్పని హెచ్చరించారు. కొత్తగా తెచ్చిన మూడు క్రిమినల్ చట్టాలను వచ్చే ఏడాదిలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు షా చెప్పారు. క్రిమినల్ కేసులు సుప్రీంకోర్టు స్థాయి వరకు మూడేళ్లలో పరిష్కారమయ్యేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. శిక్షల శాతాన్ని 25 శాతం పెంచడమూ లక్ష్యమేనన్నారు. పీఎఫ్ఐపై నిషేధం తర్వాత చేపట్టిన చర్యలను కేంద్ర-రాష్ట్ర సమన్వయానికి ఉదాహరణగా షా పేర్కొన్నారు. ఉగ్రవాద నెట్‌వర్క్‌లను పూర్తిగా ధ్వంసం చేసేందుకు 'ప్రహార్' వ్యూహాన్ని రోజువారీ భద్రతా కార్యకలాపాల్లో అమలు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలపై 'డిటెక్ట్, డిస్‌రప్ట్, డిస్ట్రాయ్' విధానాన్ని అనుసరించాలని రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. 2026-29 మాదకద్రవ్య నియంత్రణ విజన్ డాక్యుమెంట్‌ను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్, ఐసీజేఎస్, నాట్‌గ్రిడ్, నాఫిస్ డేటాబేస్‌ల అనుసంధానంతో శక్తిమంతమైన నిఘా వ్యవస్థ ఏర్పడిందని షా తెలిపారు. కృత్రిమ మేధ, డేటా విశ్లేషణ, ప్రవర్తనా సరళి అధ్యయనం ద్వారా భవిష్యత్ ముప్పులను ముందే గుర్తించాలని యువ అధికారులకు సూచించారు.

# రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు ప్రభుత్వ బాధ్యతల్లోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాను" అని వివరించారు.

ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఈరోజు ఏర్పాటు చేసిన 22ఏ బాధితుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను విక్రయిస్తూ భావి తరాలకు కనీసం స్థలం కూడా లేకుండా చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. సామాన్య ప్రజల ఆస్తులనేమో 22ఏ నిషేధిత జాబితాలోకి నెడుతూ, ప్రభుత్వ భూములను మాత్రం ముఖ్యమంత్రి సోదరుల చేతుల్లోకి వెళ్లేలా చేస్తున్నారని విమర్శించారు. లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను పేదల వద్ద నుంచి లాక్కొని, కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఎప్పుడు 'హైడ్రా' వచ్చి ఇళ్లను కూలుస్తుందో, ఎప్పుడు 22ఏ పేరుతో తమ భూములను గుంజుకుంటారోనని ప్రజలు భయాందోళనలతో బతుకుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాలను, ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22ఏ జాబితాలో చేర్చిందని ఆరోపించారు. ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుతూ... జాబితా నుంచి భూములను తొలగించడానికి 30 శాతం వరకు కమీషన్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ 22ఏ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీస్తామని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ బ్రోకర్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దని, ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పూర్తిగా తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

# తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్

మొదటిపేజీ తరువాయి

సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే పక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్ఠం చేయాలని సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. డిసెంబర్ లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడి దారులను ఆకర్షించాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే పక్రియను వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

-------

# సికింద్రాబాద్ లో ఘనంగా మదర్ తెరిసా జయంతి ఉత్సవాలు.

## పాల్గొన్న టిడిపి జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు.






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిసెంబర్ 25 2003న సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో మనవాతావది మదర్ తెరిసా విగ్రహాన్ని నేడు మదర్ తెరిసా జయంతి ఉత్సవాలలో పాల్గొన్న షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయసులోనే సన్యాసిగా మారాలని నిర్ణయించుకొని లోరేంటో సిస్టర్స్ అనే మత సంస్థల్లో చేరడానికి ఇండియాకు వచ్చిన మదర్ తెరిసా "నార్త్ మసిదోనియాలో" జన్మించిన ఆవిడ కలకత్తాలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సమయంలో నగరంలోని పేదరికం,అనారోగ్యం,చూసి చలించిపోయిన మదర్ తెరిసా 1950వ సంవత్సరంలో కలకత్తాలో మిషనరీస్ ఆఫ్ చారిటీ అనే సంస్థను స్థాపించి కుష్టు రోగులు అనాధ పిల్లలు నిరాశ్రయులు చివరి దశలో ఉన్న రోగులకు సేవలు అందించడానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.ఆ మీ సేవలను గుర్తించి నోబెల్ శాంతి బహుమతి 1979 వ సంవత్సరంలో బహుకరించారు.



అనంతరం భారతదేశ అత్యున్నత పురస్కారం "భారతరత్న పురస్కారం"ఆమె పొందారన్నారు.భారత దేశ పౌరసత్వం స్వీకరించి కలకత్తా కేంద్రంగా సేవలందించారని ఈ సందర్భంగా బక్కని నరసింహులు తెలిపారు.నేటి యువత సన్మార్గంలో నడుస్తూ సామాజిక సేవ పట్ల ముందు ఉండాలని మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజం పట్ల అంకిత భావంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన,రాష్ట్ర బీసీ సెల్ శ్రీపతి సతీష్,టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్,టిడిపి కంటోన్మెంట్ అధ్యక్షుడు గౌరీ శంకర్,టిడిపి నేతలు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుద్ర పూజ సామాగ్రి స్టోర్స్ ఘనంగా ప్రారంభోత్సవం





**సజాద్ నగర్, (ప్రజావినికిడి):**
షాద్‌నగర్ పరిధిలోని పరిగి రోడ్‌లో విశాల్ మార్ట్ షాపింగ్ మాల్ పక్కన నూతనంగా రుద్ర పూజ స్టోర్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ నూతన పూజా సామాగ్రి స్టోర్‌ను ఏర్పాటు చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికికుటుంబ సభ్యులతో స్టోర్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం తల్లి తండ్రి తో చేయించారు. మిత్రులతో ప్రజా ప్రతినిధులు అదేవిదంగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాయకులు ఘనంగా పాల్గొన్నారు. రుద్రా పూజ స్టోర్ లో వివిధ రకాల పూజా సామాగ్రి, పూజా వస్తువులు అందుబాటులో ఉండేలా స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు స్టోర్ నిర్వాహకులు తెలిపారు. పండుగలు, శుభకార్యాలు, ప్రత్యేక పూజలతో పాటు నిత్య పూజలకు అవసరమైన సామాగ్రి లభించే విధంగా రుద్ర పూజ స్టోర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. షాద్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రుద్ర పూజ స్టోర్స్ సందీప్ ముదిరాజ్ కోరారు.

# మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కొత్తూర్,(ప్రజావినికిడి):** మండలంలోని జె.పి.దర్గాలో మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,
ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్గా నుంచి నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి నడిచారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి,ప్రేమ,దయ,సోదరభావం వంటి విలువలు సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో,పరస్పర గౌరవంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి,సంతోషం,



సౌభ్రాతృత్వాన్ని తీసుకురావాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత గోపాల్ నాయక్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, మాజీ మండల అధ్యక్షులు



పెంటనోళ్ళ యాదగిరి,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ రవీందర్ నాయక్, నాయకులుతస్లీమ్,రవి,యాదగిరి,పాపయ్యయాదవ్,గోపినాయక్,రాఘవేందర్, రాము నాయక్, మోహన్,మల్లేష్,ముఖీద్,హనుమంతు,సోమ్లా నాయక్,లింగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ పర్వదిన సందర్భంగా జెపి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

## పాల్గొన: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**కొత్తూరు,(ప్రజావినికిడి):**
మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని ప్రసిద్ధ జహంగీర్ పీర్ దర్గాలో ముస్లిం మత పెద్దలతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చదర్ సమర్పించి ప్రత్యేక దువా చేశారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మరియు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు విల్లివిరియాలని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త బోధించిన కరుణ,ప్రేమ, శాంతి మార్గాలు సర్వమానవాళికి ఆదర్శనీయమని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ



జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్ రాజు,రషీద్,నవాజ్,డీలర్ కుమార్,శివ చారి,అయూబ్ మైనారిటీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంట కళ్యాణ మహోత్సవం..

## ఎమ్మెల్యే ఇంట కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బక్కనినరసింహులు..




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంట పెల్లి సందడి తన మేనకోడలు రాణి శివకుమార్ ల కళ్యాణ క్రతువులో భాగంగా పట్టణంలోని ఆయన స్వగృహానికి వెళ్లి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టిడిపి జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే ఇద్దరు ఆత్మీయ పలకరింపు పెళ్లి ఇంట చూపరులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, కాంగ్రెస్ నేతలు తిరుపతి రెడ్డి,బాబర్ అలీ ఖాన్,బాలరాజ్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,రిపోర్టర్ మల్చలం రమేష్,ముబారక్ ఖాన్, మాణిక్యం,మాధవులు తదితరులు పాల్గొన్నారు.



# హేమజీపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా బోనాల పండుగ

## పాల్గొన్న గ్రామ ఉప్ప సర్పంచ్ గంజాయి విజయ విష్ణు



**బాలానగర్,(ప్రజావినికిడి):**
బాలానగర్ మండలం హేమజీపూర్ గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ భైరమోని వసంత యాదగిరి ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ, ఆధునిక కాలంలో ఎన్ని మార్పులు వచ్చినా,మన సనాతన ఆచారాలను, సంస్కృతిని కాపాడుకుంటూ రావడం మన అందరి బాధ్యతని,మన పూర్వీకులు మనకు అందించిన సనాతన సాంప్రదాయాల వైభవానికి బోనాల పండుగ, నిలువెత్తు ప్రతీకలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామవార్డు మెంబెర్స్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 కు నూతన యూత్ అధ్యక్షుడి నియామకాంపై సామిడి గోపాల్ రెడ్డి హర్షం వ్యక్తం

## ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 కు నూతనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వరికుప్పల శివ



**మహేశ్వరం, (ప్రజావినికిడి ):** టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా అయన నివాసం లో కలిశారు. అనంతరం సామిడి గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువతో సత్కారించారు.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ లో కష్ట పడ్డవారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందని నాతోపాటు పార్టీకి పనిచేసేవారికి కె ఎల్ ఆర్ మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అండగా ఉంటారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మలా రవీందర్ రెడ్డి, మట్ట సత్య నారాయణ కోప్షన్ సభ్యులు, జెటవత్ రవినాయక,టీజీ యూత్ సెక్రటరీ చరణ్ రెడ్డి సామిడి ధరరత్ స్వామి నాయక్, మహిళా అధ్యక్షులు కాట్నే పద్మశ్రీ,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ పద్మ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు నక్క బాలకృష్ణ, గండికోట అంజయ్య,కేతా వత్ చిన్న,మూర్తి తదితరులు పాల్గొన్నారు,

# శ్రీశ్రీ మహంకాళి శ్రీ శ్రీ పోచమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టపన లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

**నాగోల్,(ప్రజావినికిడి):**
నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ మహంకాళి అలాగే శ్రీశ్రీ పోచమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు



**షాద్ నగర్,(ప్రజావినికిడి ):**
ఇమ్ముల్లర్వ జేపీ దర్గా మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్రమైన రోజున ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి ప్రేమ,కరుణ, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన ఆకాంక్షించారు.
మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రజలందరిలో ఐక్యత, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం మరింత పెంపొందించేలా ఉండాలని చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమాభిమానాలతో,శాంతియుత వాతావరణంలో జీవించాలని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ముందుకు సాగాలని అన్నారుఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణుల కుటుంబాల్లో ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు, శాంతి,సమృద్ధి నిండాలని కోరుకున్నారు. మిలాద్ ఉన్ నబీ సందేశం సమాజంలో మానవత్వం, సేవా భావం, సోదరభావాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు.అన్ని మతాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ, ఐకమత్యంతో ఉంటేనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పవిత్ర పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ మరోసారి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు

## మధు నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**షాద్‌నగర్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మధు కుటుంబ సభ్యులను అభినందించారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వంరఘు నాయక్, కృష్ణారెడ్డి, కుమారస్వామి గౌడ్,బాలరాజు గౌడ్, కొమ్ము కృష్ణ,కౌన్సిలర్ పెంటయ్య, మురళీమోహన్, అప్పి,బచ్చలి నరేష్,రాజు నాయక్,శ్రీశైలం గౌడ్,రవితేజ, మహేందర్, సోలిపూర్ అనిల్, ప్రదీప్ ముదిరాజ్, లడ్డు,అజయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మధు గృహప్రవేశానికి హాజరైన సీనియర్ జర్నలిస్టు కెపి



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
మాజీ కాంగ్రెస్ యువ నాయకుడు మధు నూతన గృహప్రవేశ కార్యక్రమం కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు కె.పి. జర్నలిస్టులు రాఘవేందర్ గౌడ్,శివకుమార్ హాజరై మధు కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నూతన గృహంలో మధు కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకున్న మధును అభినందించి, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధు కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో విదేశీ మద్యం స్వాధీనం

**హైదరాబాద్,ఆగస్ట్26(ప్రజావినికిడి):** నగరంలోని తార్నాక ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం స్వాధీన పరుచుకుంది. మొత్తం 67 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని వివరించింది. తార్నాకలో ఓ వ్యక్తి డిఫెన్స్ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు.. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంకు సమాచారం అందింది. దీంతో ఆ ఇంటిపై బుధవారం దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఆ ఇంటి యజమాని వద్ద తొలుత పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. అనంతరం ఆ ఇంట్లో సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా మరో 57 బాటిళ్లను గుర్తించింది. వాటిని కూడా స్వాధీనం చేసుకుంది. ట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తి.. మాజీ సైనికుడి కుమారుడు ఆర్. మాధవన్‌గా గుర్తించామని పేర్కొంది. అతడిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్పగించామని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం వివరించింది.

# సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

### నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి విమోచన కమిటీ కన్వీనర్



**హైదరాబాద్,ఆగస్టు 26:(ప్రజావినికిడి):**
సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ విమోచన కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్,కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, సభ్యులు కప్పర ప్రసాద్, సందీప్ సాయి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దమనకాండకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం చరిత్రలో కీలక ఘట్టమన్నారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన రోజును తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**బీజేపీ అనేక పోరాటాలు**

1998 నుంచి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ అనేక పోరాటాలు నిర్వహించిందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.మాజీ గవర్నర్లు సీహెచ్ విద్యాసాగర్ రావు, బండారు దత్తాత్రేయ, ప్రస్తుత త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి,కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి,బండి సంజయ్ కుమార్,రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తదితరుల నాయకత్వంలో వివిధ దశల్లో ఉద్యమాలు జరిగాయని చెప్పారు.విమోచన దినోత్సవం కోసం నిర్వహించిన ఆందోళనల్లో అనేక మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు లాఠీచార్జీలు, పోలీసుల దౌర్జన్యాలను ఎదుర్కొన్నారని,పలువురు కేసులు,శిక్షలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా కాకుండా జాతీయ సమైక్యత దినోత్సవంగా నిర్వహించడం ద్వారా చరిత్రను పక్కన పెట్టిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తూ విమోచన చరిత్రను విస్మరిస్తోందని ఆరోపించారు.
ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ విమోచన చరిత్రను వక్రీకరించవద్దని ఆయన అన్నారు. ఎంఐఎం ఒత్తిళ్లకు తలొగ్గి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకుండా ప్రభుత్వాలు వెనకడుగు వేస్తున్నాయా? అని ప్రశ్నించారు. దారుస్సలాం ఆదేశాలు పాటిస్తారా? అంబేద్కర్ రాజ్యాంగాన్ని పాటిస్తారా? అని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నిలదీశారు.

**కర్ణాటక, మహారాష్ట్రలో అధికారికంగా ఉత్సవాలు**

హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్న ప్రస్తుత కర్ణాటకలోని మూడు జిల్లాలు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాల్లో ఎన్నో ఏళ్లుగా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కర్ణాటకలో 'కల్యాణ కర్ణాటక విమోచన దినోత్సవం', మహారాష్ట్రలో 'ముక్తి దివస్' పేరుతో కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు తెలంగాణలో మాత్రం విమోచన చరిత్రను అధికారికంగా గుర్తించడానికి ప్రభుత్వాలు ఎందుకు వెనుకాడుతున్నాయని ప్రశ్నించారు.

**కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోంది**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ విమోచన చరిత్రకు తగిన ప్రాధాన్యత ఇస్తోందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.కేంద్రం చరిత్రను గౌరవిస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోందని ప్రశ్నించారు.

**వీరభైరాన్‌పల్లి అమరవీరులకు నివాళి**

తెలంగాణ విమోచన చరిత్రను గ్రామ గ్రామానికి తీసుకెళ్లేందుకు కమిటీ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 27న వీరభైరాన్‌పల్లిలో రజాకార్ల దమనకాండకు బలైన అమరవీరులకు ఘన నివాళులు అర్పించనున్నట్లు చెప్పారు.వీరభైరాన్‌పల్లి ఘటన తెలంగాణ విమోచన పోరాటంలో రజాకార్ల దమనకాండకు నిదర్శనమని, అక్కడ ప్రాణత్యాగం చేసిన అమరవీరుల చరిత్రను భావితరాలకుతెలియజేయాల్సినఅవసరంఉందన్నారు.తెలంగాణ విమోచన పోరాట చరిత్రను మరుగున పడనివ్వకుండా, గ్రామ గ్రామానికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.
సెప్టెంబర్ 17 వరకు తెలంగాణ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి విమోచన పోరాట చరిత్రపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలంగాణ విమోచన కమిటీ నాయకులు వెల్లడించారు.

# రాజకీయాల్లో 'రవి' కాంతులు..

## అంజన్న రాజకీయ వారసుడిగా "రవీందర్ యాదవ్"..

**బీఆర్ఎస్ నేతలను వెంట తిప్పుకుంటూ చురుకుగా కార్యక్రమాలు.. - యువనేత వై.రవీందర్ యాదవ్ కొత్త రాజకీయ సమీకరణ..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రాజకీయం..ఇది ఎప్పుడు ఎలా మారుతుందో తెలియదు.. నాయకుడిగా ఎవరు ఎదుగుతారో.. ఎవరు ఎటువైపు కదులుతారో అర్థం కాదు..కానీ షాద్ నగర్ బీఆర్ఎస్ లో మాత్రం ఒకటి స్పష్టంగా కనిపిస్తుంది.మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పెద్ద కుమారుడు రవీందర్ యాదవ్ రాజకీయంగా "యాక్టివ్" గా మారిపోయారు.. బీఆర్ఎస్ వర్గాలను ఉత్సాహపరుస్తూ చురుకుగా ముందుకు సాగుతున్నారు.ఎల్లప్పుడూ వివాదాలకు దూరంగా ఉంటూ ఆచితూచి నిరంతరం అడుగులు వేస్తూ గత పాలన అనుభవంతో ముందుకు సాగుతూ రాజకీయంగా ఒక నూతన ఒరవడిని సృష్టించబోతున్నారు. ఈ మధ్యకాలంలో నియోజకవర్గంలో రవీందర్ యాదవ్ అలియాస్ రవన్న రాజకీయ పర్యటనలు విమర్శకులను సైతం ఆలోచింపజేస్తున్నాయి.
ఇటీవల కాలంలో మరోవైపు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా బిఆర్ఎస్ పార్టీలో అంజయ్య యాదవ్ నే ప్రధాన ప్రత్యర్థిగా భావించడం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మధ్యకాలంలో యాదవ సామాజిక వర్గం పార్టీలకు అతీతంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్వగృహానికి వెళ్లి సామాజిక సమావేశానికి హాజరు కావడం కూడా రాజకీయంగా వారికి ఉన్న పట్టు గురించి తెలియజేస్తుంది.అలాగే
స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సైతం తన కోడలు రాణి వివాహానికి ఇంటికి వెళ్లి మరి పత్రిక ఇచ్చి స్వయంగా ఆహ్వానించడం ప్రస్తుతం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిందనీ చెప్పవచ్చు, తన మేనకోడలు వివాహ పత్రిక ఇచ్చిన వైనం మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఇంటి గడప తొక్కిన వీర్లపల్లి శంకర్ రాజకీయ ధైర్యంతో ఎవరి రాజకీయ పలుకుబడి ఏమిటో చెప్పకనే చెబుతుందని రాజకీయాల్లో ఒక పెను సంచలనంగా మారుతుంది. ఎమ్మెల్యే నేటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఎంతో పెద్దమనసుతో మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లడం మంచి మార్పుకు కారణమని కొందరు అంటుండగా కాంగ్రెస్ పార్టీలో మాత్రం ప్రత్యర్థి ఇంటి గడప తొక్కడం కొంత ఇబ్బందికర పరిస్థితి గానే చెప్పవచ్చు.అదే బిఆర్ఎస్ పార్టీలో మాత్రం ఫుల్ జోష్ నెలకొంది.ముఖ్యంగా యువనేత రవీందర్ యాదవ్ అంజన్న రాజకీయ వారసుడిగా లైన్ క్లియర్ అవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఒక్కసారి మారుతున్న తాజా రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే..

**నిన్నటి కథ..**

రాజకీయాల్లో తూక్యా.. మైక్యా... అంటూ నిన్నటిదాకా తిట్టుకున్న కాంగ్రెస్ – బీఆర్ఎస్ రాజకీయాలు మనకు తెలిసిందే. ప్రస్తుతం ఈ వాతావరణంలో చాలా వరకు మార్పు కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రాజకీయంగా కుమారుడిని తెరమీదికి తెచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరోవైపు రవీందర్ యాదవ్ కూడా పదేళ్లపాటు తండ్రికి అన్ని విధాల అండగా ఉండి పాలనలో తన భాగస్వామ్యాన్ని అందించడంతో పాటు రెండవసారి తన తండ్రి గెలుపుకు కారణమయ్యారుఓటమి తర్వాత కూడా నిరంతరం యాక్టివ్ గా ఉంటూ కార్యకర్తలను వదులుకోకుండా గ్రామాలు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో పటిష్టంగా ఉండేలా కృషి చేస్తున్నారు.రానున్న ఎన్నికల్లో విజయం కోసం ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వర్గం ప్రత్యేకంగా ఏర్పడడం పార్టీకి కొంత శరాఘాతంగా మారినప్పటికీ ఆ లోటును పూడ్చి పార్టీకి జవసత్వాలు అందించే దిశగా రవీందర్ యాదవ్ అడుగులు వేస్తున్నారు.దీనికి తోడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడ రవీందర్ యాదవ్ నే తన ప్రత్యర్థిగా భావిస్తున్నారని స్పష్టమవుతుంది.ఎన్నడూ అంజయ్య యాదవ్ ఇంటి గడప కూడ తొక్కని వీర్లపల్లి శంకర్ స్వయంగా వెళ్లి అతడిని వివాహానికి ఆహ్వానించడం ప్రత్యర్థులకు మింగుడు పడనిదిగా మారింది.ఇంత శత్రుత్వం ఉన్న అది రాజకీయాలకే పరిమితం అని, మంచి,చెడు సమయాలలో ఒకరికి ఒకరు కలిసి ఉండాలని సంకేతాన్ని ఈ ఇరువురు నాయకులు ఇవ్వడం రాజకీయ పెను మార్పులకు ఊతాన్ని ఇస్తున్న అంశం.ప్రస్తుతం రాజకీయాలకు ఇలాంటి మార్పులే కావాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఇదేంటి.. ఇలా జరిగింది..**

నిన్న మొన్నటి దాకా రాజకీయ శత్రువులుగా ఉన్న కాంగ్రెస్–బీఆర్ఎస్ వర్గాలలో మాత్రమే కాదు.. ప్రత్యర్థులలో కూడా రాజకీయంగా ఇద్దరు ఇద్దరే అనిపించుకున్న ఎమ్మెల్యే శంకర్,రవీందర్ యాదవ్ ల కలయిక ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఒకవైపు ఇప్పటికే బీఆర్ఎస్ లో నవీన్ రెడ్డి వర్గం రూపంలో రాజకీయ కుంపటి ఉంది.ఇలాంటి దశలో ఎమ్మెల్యే శంకర్ రవీందర్ యాదవ్ కి ప్రాధాన్యతనివ్వడం చర్చకు దారి తీస్తుంది.మరోవైపు బిజెపి నాయకులకు కూడా ఇది మింగుడు పడడం లేదు. దశాబ్దాలుగా షాద్ నగర్ నియోజకవర్గంలో తమ సత్తా చాటాలని ప్రయత్నిస్తున్నా .. బిజెపి నాయకులు మారినా రాజకీయ సీన్లతో ఎలా ముందుకు వెళ్లాలో అర్థంకాని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. రవీందర్ యాదవ్ కూడా రాజకీయంగా ఎన్నికల సమయంలో పోరాడాలి.. ఇప్పుడు విమర్శలు అవసరం లేదు.. పార్టీని పటిష్టం చేయడం ముఖ్యం అనే ధోరణిలో గ్రామ గ్రామానికి వెళుతూ బీఆర్ఎస్ నేతల్లో మంచి ఉత్సాహాన్ని నింపుతూ వివాదాల జోలికి పోకుండా ముందుకు సాగుతుండడం ద్వారా ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేది రవీందర్ యాదవ్ అన్న చర్చ ప్రతి చోటా సాగుతోంది. కొంతమంది కార్యకర్తలు అభిమానులు రవీందర్ యాదవ్ ను ఎమ్మెల్యేగా చూడాలి అంటూ సోషల్ మీడియాలో ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు. దీన్నిబట్టి భారత రాష్ట్ర సమితిలో రవీందర్ యువసత్తా కనిపించే విధంగా తాజా పరిణామాలు దీనిని బలపరుస్తున్నాయి.దీనితో నియోజకవర్గ రాజకీయం రసవత్తరంగా మారింది

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కోడెల మృతి కారకులపై చర్యలు తప్పవు

## గోశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించిన ఆది

**వేములవాడ,ఆగస్ట్26(ప్రజావినికిడి):**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ తిప్పాపూర్ గోశాలలో ఐదు కోడెలు మృతి చెందాయి. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. గోశాల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గోశాలలో కోడెల సంరక్షణ, నిర్వహణపై అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో తిప్పాపూర్ గోశాలను బుధవారం ఆది శ్రీనివాస్ సందర్శించారు. గోశాలలో పరిస్థితులను పరిశీలించి, కోడెలకు అందుతున్న సంరక్షణ, ఆహారం, వైద్య సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా గోశాల నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో 40 ఎకరాల్లో ఆధునిక గోశాల నిర్మించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాల సామర్థ్యాన్ని పెంచుతున్నామని తెలిపారు. అవసరమైన మేరకు కోడెలను ఇతర ప్రాంతాలకు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. భక్తులు సమర్పించే నిజ కోడెలను గోశాలకు తీసుకువచ్చిన వెంటనే ప్రత్యేకంగా క్వారంటైన్‌లో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా వచ్చే కోడెల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన తర్వాతే వాటిని ఇతర కోడెలతో కలపాలని సూచించారు. దీనివల్ల వ్యాధుల వ్యాప్తిని అరికట్టే అవకాశం ఉంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. అలాగే, పాలు మానేసిన కోడెలను మాత్రమే భక్తులు స్వామివారికి సమర్పించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. గోశాలలో కోడెలకు మెరుగైన సంరక్షణ అందించడంతో పాటు భక్తుల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. దు కోడెల మృతికి గల కారణాలపై పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

# కళ్ల ముందే నా భార్య చనిపోయింది

## డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం అంటూ ప్రయాణికుల రోదన

**సూర్యాపేట,ఆగస్ట్2(ప్రజావినికిడి)::** తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదం గురించి బస్సులో ప్రయాణిస్తూ.. తృటిలో ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణికుడు చెప్పిన మాటలు వింటే కన్నీళ్లు రాక మానవు. హైదరాబాద్ నుండి ఏలూరు వెళ్తుండగా కోదాడ మండలం దుర్గాపురం స్టేజి వద్ద ఈ ప్రమాదం జరిగింది. టీ బ్రేక్ తీసుకున్న అనంతరం బస్సు తిరిగి ప్రారంభమైన గంటలోపే ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు బస్సులో ప్రయాణిస్తున్న ఓ క్షతగాత్రుడు చెప్పాడు. వెనుక సీట్లో తన భార్య కూర్చుందని, ప్రమాదంలో ఆమె మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే ముందు సీట్లలో కూర్చున్న ప్రయాణికులు కూడా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని క్షతగాత్రుడు ఆరోపిస్తున్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే పెద్దపెద్ద ఇనుప రాడ్లు బస్సులోని ప్రయాణికులపై పడటంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయని, ఆ గాయాల కారణంగానే కొంతమంది ప్రాణాలు కోల్పోయారని చెప్పాడు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ఆరుగురి ప్రాణాలను బలితీసుకుందని ప్రయాణికులు చెబుతున్నారు. అప్పటికే ప్రమాదానికి గురై రోడ్డుపై ఆగిపోయిన లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన తర్వాత లారీ రోడ్డుపైనే ఆగిపోవడం, ఆ లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ గుర్తించకపోవడం వల్లే ప్రాణనష్టం జరిగిందన్నా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ప్రమాదంలో ఆరుగురు ఆసుపత్రికి చేరుకునేలోపే మృతి చెందారని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. మరో 14 మంది తీవ్ర గాయాలతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన 14 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రమాదం అనంతరం ఆసుపత్రికి వచ్చిన క్షతగాత్రులకు తల, ఛాతి, కడుపు భాగాల్లో తీవ్ర గాయాలైనట్లు చెబుతున్నారు. బలమైన ఇనుప రాడ్లపై పడటం వల్లే పలువురికి తీవ్ర గాయాలయ్యాయన్నారు.

# పటేల్ పట్వారీ విధానంతో భూసమస్యలు తక్కువే

## బిఆర్ఎస్ ధరణితో దోపిడీ మొదలు పెట్టింది

## ప్రభుత్వ సలహాదారు విహెచ్ విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్26(ప్రజావినికిడి):**



గతంలో పటేల్ పట్వారి విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అన్నారు. గతంలో భూ సమస్యలు అంతగా వచ్చేవి కావన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకొచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నాయని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమంతరావు సూచించారు. ఈ మేరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌ను కట్టి ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా మార్చారని తెలిపారు. గాంధీభవన్ కూడా ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయ్యేలా ముఖాముఖీ కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ఈరోజు ముఖాముఖి కార్యక్రమంలో.. భూములకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా తన దృష్టికి వచ్చినట్లు వీహెచ్ తెలిపారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవ్వాలని చూస్తున్నారని వీహెచ్ అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమెరికాలో సాధ్యమని.. భారత దేశంలో కాదన్నారు. ప్రధాని మోదీకి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సంబంధాలు ఉన్నాయని.. అందుకే భారత్‌ను అమెరికాలా చేయాలని మోదీ చూస్తున్నారని అన్నారు. భారత్ సెక్యులర్ దేశమని.. ఇక్కడ వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాధ్యం కాదని చెప్పారు. భారత దేశంలో భిన్న మతాలు, భిన్న కులాల ఉన్నాయన్నారు. కేంద్రం చేస్తున్న క్యాస్ట్ సెన్స్, కులగణనలో బీసీల కాలమే లేదని తెలిపారు. అలాంటిది వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎక్కడిదని ప్రశ్నించారు. 70 శాతం ఉన్న బీసీలకు అన్యాయం చేస్తారా అంటూ నిలదీశారు. ముందు బీసీల సంగతి తేల్చాలన్నారు. 'మేము వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు వ్యతిరేకం' అని స్పష్టం చేశారు. కులగణన పేరుతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న ఓట్లకు, ఈసీ లెక్కలకు తేడా ఉందని వీహెచ్ పేర్కొన్నారు.

# 9 రాష్ట్రాలు... 4500 కిలోమీటర్లు...10 రోజులు...

## ఐబీఆర్ అచీవర్స్ అవార్డు సాధించిన ఏలూరుకు చెందిన కడలి లక్ష్మీనారాయణ




**ఏలూరు, ఆగష్టు,26 (ప్రజావినికిడి):** బైకింగ్ మీద ఉన్న అభిరుచి కలిగిన యువకుడు అదే అభిరుచితో కేవలం 10 రోజులలో 9 రాష్ట్రాలను 4500 కిలోమీటర్లు బైక్ పై చుట్టి ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి ఐబీఆర్ అచీవర్స్ అవార్డును సాధించాడు. ఏలూరుకు చెందిన కడలి లక్ష్మీనారాయణ హైదరాబాద్ లోని బైకింగ్ కమ్యూనిటీ లో సభ్యుడు. బైక్ రైడింగ్ మీద ఉన్న అభిరుచితో బైకింగ్ కమ్యూనిటీ తరపున భరద్వాజ్, వినోద్ లతో కలిసి 2025, డిసెంబర్, 6వ తేదీ నుండి 16వ తేదీ వరకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, గోవా రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాలను కలుపుతూ దక్షిణ భారత తీర ప్రాంతాన్ని చుట్టి వచ్చారు. సుదీర్ఘ ప్రయాణం, వాతావరణ పరిస్థితులలో మార్పులు, రోడ్డు పరిస్థితులు వంటి ఎన్నో సవాళ్లు ఎదురైనా అనుకున్న లక్ష్యాన్ని అనుకున్న సమయానికి పూర్తిచేశారు. ఈ యాత్రను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ – 2026 లో ఐబీఆర్ అచీవర్స్ గా గుర్తించింది. ఈ సందర్భంగా ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ ప్రతినిధులు కడలి లక్ష్మీనారాయణ, భరద్వాజ్, వినోద్ లకు సర్టిఫికెట్, మెడల్ ను ఇటీవల అందజేశారు. ఈ విజయంపై కడలి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బైక్ ప్రయాణం తమకు ఎన్నో మరచిపోలేని అనుభూతులు, అనుభవాలను అందించిందని, తమ కల నెరవేరిన క్షణం మరచిపోలేమన్నారు. తన ఈ విజయాన్ని తాను పుట్టిన ప్రాంతమైన ఏలూరుకు అంకితం చేస్తున్నానన్నారు. ఇదే స్పూర్తితో మరిన్ని సాహసయాత్రలు చేపడతామని చెప్పారు. ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి అవార్డును కడలి లక్ష్మీనారాయణ, భరద్వాజ్, వినోద్ లను బంధువులు, మిత్రులు అభినందించారు.

# వృద్ధులు లక్ష్యంగా సైబర్ ముఠాలు

## సోషల్ ఇంజనీరింగ్ నాటకాలకు తెర -అప్రమత్తంగా ఉండాలన్న సిపి సజ్జన్నార్

**హైదరాబాద్,ఆగస్ట్26(ప్రజావినికిడి):** హైదరాబాద్ నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొదట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా 'సోషల్ ఇంజనీరింగ్' నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/ డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో



ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై ఫోన్ దొరికిందని.. వేరొకరు కూడా ఆ ఫోన్ తమదే అని ÷-లకెయిమ్ చేస్తున్నారని చెబుతారు. ఫోన్ మీదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు. ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. వెంటనే బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్ లిలిలి.ఇ।తిస.ణనీల.తినిలో మొబైల్ ఎఓఇఎ నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలి. ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి' అని సీపీ సూచించారు.

# బయ్యారం పెద్ద చెరువుకు గోదావరి జలాలు తరలింపుకు సహకరించాలని మంత్రికి వినతి.

**బయ్యారం,ఆగస్టు 26.(ప్రజావినికిడి):**
బయ్యారం పెద్ద చెరువుకు గోదావరి జలాల తరలించుటకు,తీవ్రమైన ఎల్నినో ప్రభావంతో ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకోవాలని,సీతారామ ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను ఇల్లందు ప్రాంతం మసివాగు ద్వారా గ్రావిటీ ద్వారా సాగునీటిని తరలించే అవకాశం ఉన్నదని,దానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క కలిసి బయ్యారం మండల రైతుల ఇబ్బందులను ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సాగునీటి కష్టాలను మంత్రికి వివరించారు.దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి డిపిఆర్ తయారుచేసి బయ్యారం చెరువుకు గోదావరి జలాలను అందించి నియోజకవర్గంలోని



పలు మండలాల్లో వేల ఎకరాలు పంట పొలాలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.గత మూడు రోజులుగా హైదరాబాదులోనే ఉండి ఎమ్మెల్యే కోరం కనుకయ్య,పలువురు క్యాబినెట్ మంత్రులను, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి సహకారంతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఇరిగేషన్, ఆర్థిక



శాఖ,రెవెన్యూ శాఖ,పంచాయతీరాజ్ శాఖ మంత్రులను కలిసి వినతిపత్రాలు అందించారు.దీనికి సానుకూలంగా స్పందించిన క్యాబినెట్ మంత్రులు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల గ్రామపంచాయతీ సర్పంచులు, డైరెక్టర్లు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగర శివార్లలో అక్రమ పాన్ మాసాల తయారీ

**గుట్టు రట్టు చేసిన జిఎస్టీ అధికారులు**

**పాన్ మసాలాలతో 160 కోట్ల జిఎస్టీ ఎగవేత**

**కీలక నిదితుడిని అరెస్ట్ చేసిన అధికారులు**

**హైదరాబాద్,ఆగస్టు 26(ప్రజావినికిడి):**
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అక్రమ పాన్‌మసాలా, పొగాకు తయారీ కేంద్రం గుట్టును సెంట్రల్ జీఎస్టీ అధికారులు రట్టు చేశారు. హైదరాబాద్ నగర శివార్లలో ఓ షెడ్‌లో రహస్యంగా వీటిని అక్రమంగా తయారీ చేస్తున్నట్లు వారికి సమాచారం అందింది. ఈ సందర్భంగా కీలక వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడిని హైదరాబాద్ ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. అతడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని కోర్టు విధించింది. ఆగస్టు 20వ తేదీన ఈ కేంద్రంపై సీజీఎస్టీ అధికారులు దాడులు నిర్వహించారు. సుమారు 5,500 కిలోల ప్యాక్ చేసిన పాన్ మసాలా, పొగాకు నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 76 లక్షల విలువైన సరుకును సీజ్ చేశారు. ఈ దాడుల్లో 2,015 కిలోల పాన్ మసాలా మిశ్రమంతోపాటు



810 కిలోల పొగాకు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా 40 ఎఫ్ఎఫ్ఎస్ ప్యాకింగ్ యంత్రాలను సీజ్ చేశారు. కేంద్రంలో 56 మంది కార్మికుల పని చేస్తున్నట్లు గుర్తించారు. పలు బ్రాండ్లతో పాటు పేరు లేని పాన్ మసాలా, జర్దాను తయారీ చేస్తున్నట్లు సీజీఎస్టీ అధికారులు కనుగొన్నారు. ఈ అక్రమ ఉత్పత్తుల రవాణాకు వినియోగిస్తున్న రెండు వాహనాలు సీజ్ చేశారు. భారీగా ప్యాకింగ్ మెటీరియల్‌తోపాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇక జీఎస్టీ, హెచ్ఎస్ఎన్ఎస్ సెస్, కేంద్ర ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా ఈ ఉత్పత్తుల విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు పన్ను, సెస్ ఎగవేత విలువ సుమారు రూ.160 కోట్లుగా గుర్తించామని వివరించారు. యంత్రాల సంఖ్య, సామర్థ్యం, నిల్వలు, సిబ్బంది వివరాల ఆధారంగా పన్ను ఎగవేత అంచనా వేసినట్లు సీజీఎస్టీ అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండానే ఈ పాన్‌మసాలా, పొగాకు ఉత్పత్తులను నిందితులు తయారీ చేస్తున్నారని సీజీఎస్టీ అధికారులు చెప్పారు.

# 28 నుంచి ఇందిరమ్మ ఇళ్ల లాటరీ

## రోజుకు నాలుగు నియోజకవర్గాల్లో నిర్వహణ

**హైదరాబాద్,ఆగస్టు 26(ప్రజావినికిడి):**
ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా హైదరాబాద్ పరిధిలో నిర్మించనున్న ఇండ్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ ఈ నెల 28 నుంచి 31 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు చొప్పున 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం తెలిపారు. ఈ లాటరీ ప్రక్రియనంతటినీ యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని, ఎటువంటి అనుమానాలు, అపోహలకు తావివ్వకుండా పూర్తి పారదర్శకంగా లాటరీ డ్రా



తీసేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలాభావం భద్రతా ఏర్పాట్లు తదితర కారణాల వలన లాటరీ కేంద్రాల్లోకి దరఖాస్తు దారులందరినీ అనుమతించలేమని, అయితే, ఆయా కేంద్రాల వద్ద లాటరీ జరుగుతున్న తీరును ప్రజలందరూ స్క్రీన్లపై వీక్షంచేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లాటరీ పక్రియ ప్రత్యక్ష ప్రసారాన్ని వెబ్ సైట్ లోనూ హౌసింగ్ డిపార్ట్ మెంట్ సోషల్ మీడియా హ్యాండిల్స్ బిణరట.నౌతిఇతిజీ తో ఉన్న ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ ల ద్వారా చూడవచ్చని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకం కింద ఇండ్లు కావాలనుకునే వారి నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. వచ్చిన దరఖాస్తులన్నిటినీ పరిశీలించడమే కాకుండా, అనర్హులుగా గుర్తించిన వారి నుంచి అభ్యంతరాలను కూడా తీసుకుని పరిష్కరించినట్లుగా వైస్ ఛైర్మన్ వి పి గౌతం తెలిపారు.


ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆర్థికపతనం దిశగా .. అమెరికా ఫస్ట్ నినాదం !

**ఆగస్టు 26 (ప్రజావినికిడి):**
ఇరాన్‌తో జరిగిన యుద్ధం, అంతర్జాతీయంగా వివిధ దేశాలతో అనుసరిస్తున్న విధానా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల సామాన్య పౌరులను చికాకు పెట్టిస్తోంది. ఇప్పటికే అక్కడ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యాసవర ధరలు కూడా పెరిగాయి.

ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికా ఓ రకంగా చతికిలపడిందనే చెప్పాలి. ఈ అనుభవం రష్యాకు కూడా వచ్చింది. ఉక్రెయిన్‌పై దాడులు రష్యానూ దెబ్బతీసాయి. యుద్ధాలతో విజయం దక్కకపోగా... ఆర్థిక రంగంలో వైఫల్యాలలు తీవ్రమవుతున్నాయి. దేశంలో సగటు పౌరులు ట్రంప్‌ను ఎన్నుకున్నందుకు బాధ పడుతున్నారు. ప్రపంచంతో సక్రమమైన సంబంధాలు కోల్పోవడంతో వారు అనేక రంగాల్లో ఇబ్బందులు పడుతున్నారు. వలసలపై ఆంక్షలు, ప్రపంచ దేశాలపై విచక్షణారహిత సుంకాల సమరం అమెరికాను అన్ని విధాల దెబ్బతీస్తున్నాయి. భౌగోళిక రాజకీయాలలోను, అంతర్జాతీయ ఆర్థిక రంగంలోనూ అభ్యుదయానికి కాకుండా అరాచకానికి ట్రంప్ కారకుడు అవుతున్నారు. భారత్ సహా వర్ధమాన దేశాలన్నీ ఆర్థిక సంక్షోభం అంచుకు చేరుతున్నాయి. ఇవన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా అమెరికాను కూడా ముంచుతున్నాయి. అయినా ట్రంప్ ఇవేవీ గమనించడం లేదు. వచ్చే నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లుతున్న అమెరికా ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తుందా అనుమానాలు బయలుదేరాయి. లేక కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తుందా అని ప్రపంచమంతా ఎదురుచూస్తున్న విషయమిది. అమెరికాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది వేరుగా చర్చించుకోవాల్సిన అవసరం లేదు. నిరంతర యుద్ధ వ్యయాలు, సంపన్న వర్గాలకు పెద్ద ఎత్తున పన్ను కోతలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల మూలంగా




తీవ్రమవుతున్న ఇంధన, సరఫరాల సంక్షోభాలు కూడా తోడయ్యాయి. అంతర్జాతీయ కరెన్సీగా డాలర్ ప్రాబల్యం తగ్గడం మొదలైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలు పరిస్థితిని మరింతగా దిగజార్చి వేస్తున్నాయి. ఫలితంగా అమెరికా జాతీయ రుణం ఆ దేశ స్థూల దేశియోత్పత్తిలో 126 శాతంగా ఉన్నది. పోటీదారు అయిన చైనా జాతీయ రుణం జీడీపీలో 83 శాతంగా మాత్రమే ఉండగా జపాన్ జాతీయ రుణం జీడీపీలో ఇంచుమించు 250 శాతంగా ఉన్నది. అయితే జపాన్ ప్రభుత్వం తీసుకున్న రుణాలలో అత్యధికం దేశీయ బ్యాంకులు, మదుపుదారుల నుంచి తీసుకున్నవే. అమెరికా తనకు అవసరమైన నిధులను చాలా వరకు ఫెడరల్ రిజర్వ్ బాండ్లను విక్రయించడం ద్వారా సమకూర్చుకుంటున్నది. ఈ బాండ్ల కొనుగోలుదారులలో అత్యధికులు విదేశీ సంస్థలు, మదుపుదారులే కావడం గమనార్హం. ఈ భారీ రుణంపై ఏటా 1 లక్ష కోట్ల డాలర్లకు పైగా వడ్డీ చెల్లిస్తున్నారు. అమెరికా ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసినవారు నష్టాలు వాటిల్ల వచ్చనే భయంతో వాటిని విక్రయిస్తున్నారు. తక్కువ వడ్డీ రేట్లకు ఆ బాండ్లను మరిన్ని కొనడానికి నిరాకరి స్తున్నారు. ఈ పరిస్థితి కూడా అమెరికా రుణ సంక్షోభానికి దారితీసింది. దీని నుంచి బయట పడేందుకు తాను అమ్మిన బాండ్లను తానే కొనుగోలు చేసేందుకు అమెరికా సంసిద్ధమయినప్పటికీ పరిస్థితి మెరుగు పడడం లేదు. ఫెడరల్ ప్రభుత్వం తీసుకునే రుణం గరిష్ఠంగా 41.1 ట్రిలియన్ డాలర్లకు మించకూడదని గత ఏడాది అమెరికా కాంగ్రెస్ పరిమితి విధించింది. అయితే అంతకంతకూ పెరుగుతోన్న జాతీయ రుణ పరిమాణం ఆ గరిష్ఠ పరిమితిని 2027 ద్వితీయార్థంలో దాటుతుందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఇదంతా కూడా వాణిజ్య విధానాల కారణంగానే అని చెప్పుకోవాలి. వివిధ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించడంతో స్వేచ్ఛా వాణిజ్యం దెబ్బతింది. ప్రతిసెకనూ 90వేల డాలర్ల మేరకు, దినసరిన 7.8 బిలియన్ డాలర్ల మేరకు జాతీయ రుణం పెరుగుతుందని
కాంగ్రెస్ జాయింట్ ఎకనామిక్ కమిటీ వెల్లడించింది. 2036 సంవత్సరం నాటికి ఈ రుణభారం 64 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని కూడా ఆ కమిటీ పేర్కొంది ప్రతి అమెరిన్ పౌరుడిపై తలసరి రుణభారం 1,19,686 డాలర్లుగా లెక్క కట్టింది. అమెరికాకు ఈ రుణ దుస్థితి దాపురించడానికి డెమొక్రాటిక్, రిపబ్లికన్ ప్రభుత్వాలు రెండూ కారణమయినప్పటికీ డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు మరింత దిగజార్చా యని అమెరికన్‌లే గగ్గోలు పెడుతున్నారు. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తానన్న ట్రంప్ నిజానికి అమెరికా పతనాన్ని మరింత వేగవంతం చేస్తున్నారని అనేకులు వాపోతున్నారు. అమెరికా ఫస్ట్ నినాదం ఇప్పుడు ఆర్థిక పనం దిశగా సాగుతోంది.

## అమెరికా మరో దుందుడుకు చర్య

### వీసా ఇంటర్వ్యూల నిలిపివేత

**వాషింగ్టన్,ఆగస్టు 26 (ప్రజావినికిడి):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇమిగ్రేషన్ విధానాలతో వలసదారుల్ని వణికిస్తున్నారు. తాజాగా అమెరికా ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను అర్ధంతరంగా నిలిపివేసింది. కొన్ని షెడ్యూల్డ్ ఇంటర్వ్యూలను రద్దు చేసిందని




అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లలో శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని, దానిలో భాగంగానే వీసా అపాయింట్‌మెంట్ల సర్దుబాటు జరుగుతుందని అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది. ఇప్పటికే ఇంటర్వ్యూలు షెడ్యూల్ అయిన దరఖాస్తుదారులకు రద్దుపై మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. రీషెడ్యూలింగ్ సమయం గురించి త్వరలో తెలియజేయనున్నారు. రాయబార కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న శిక్షణ కార్యక్రమం దేని గురించి, అది ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై విదేశాంగ శాఖ పూర్తి వివరాలు వెల్లడించలేదు. అయితే.. యూఎస్ ప్రభుత్వ పథకాలపై ఆధారపడే అవకాశం ఉన్న దరఖాస్తుదారులను కాన్సులర్ అధికారులు వడపోసి, తొలగించేలా ఈ శిక్షణా కార్యక్రమం ఉండనున్నట్లు తెలుస్తోంది.

## భూతనాథ సరస్సులో ఆరు మృతదేహాలు లభ్యం

### పోలీసులకు సమాచారమిచ్చిన స్థానికులు

**బెంగళూరు,ఆగస్టు 26 (గుడివాడ మెయిల్):**
కర్ణాటకలోని భూతనాథ సరస్సులో ఈ రోజు ఉదయం ఆరు మృతదేహాలు లభ్యమవడం కలకలం రేపింది. ఇంకా ఏవైనా మృతదేహాలు ఉన్నాయా అని పోలీసులు గాలిస్తున్నారు. ప్రముఖ చారిత్రక పట్టణమైన బాదామిలో గుహాలయాలకు కింది భాగంలో భూతనాథ సరస్సులో స్థానికులు బుధవారం ఆరు మృతదేహాలను గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సరస్సులో ఇంకా ఏవైనా మృతదేహాలు ఉన్నాయేమోనని గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాలు లభ్యమైన సరస్సు ప్రముఖ పర్యటక ప్రాంతం అయినందున దీనిని వీక్షించేందుకు వచ్చి ప్రమాదవశాత్తు సరస్సులో పడి చనిపోయారా?, ఏమైనా ఆత్మహత్యా కోణమా?, ఎగువ నుంచి ఏమైనా కొట్టుకొచ్చాయా?, వీరితోపాటు ఇంకెవరైనా ఉన్నారా?, వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారా? అనే దిశగా పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఆధార్ వివరాలతో రూ.2.50 కోట్ల మోసం

### డిజిటల్ అరెస్ట్‌కు గురైన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి

### సకాలంలో స్పందించిన సైబర్ క్రై మ్ పోలీసులు

**హైదరాబాద్,ఆగస్టు 26 (ప్రజావినికిడి):**
'డిజిటల్ అరెస్ట్' పేరుతో 85 ఏళ్ల రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ అధికారినంటూ గుర్తుతెలియని వ్యక్తి బాధితుడికి ఫోన్ చేశాడు. ఆయన ఆధార్ వివరాలతో రూ.2.50 కోట్ల మోసం జరిగిందని రిటైర్డ్ ఉద్యోగిని నిందితుడు భయపెట్టాడు. అనంతరం ఈ కేసు నుంచి బయట పడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెరిఫికేషన్ పేరుతో నమ్మించి.. తన బ్యాంక్ ఖాతాలో రూ.85.20 లక్షలు జమ చేయాలని బాధితుడికి సైబర్ కేటుగాడు




సూచించాడు. నిందితుడి మాటలు నమ్మిన బాధితుడు ఆ మొత్తాన్ని అతను సూచించిన ఖాతాలో జమ చేశాడు. మరో రూ.42 లక్షలు చెల్లించాలని నిందితుడు డిమాండ్ చేయడంతో బాధితుడికి అనుమానం వచ్చింది. దీంతో సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన రిటైర్డ్ ఉద్యోగి.. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తెలంగాణ సైబర్ పోలీసులు.. కోయంబత్తూరులోని ఐడిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచ్‌లో నిందితుడి ఖాతాను గుర్తించి, అందులో ఉన్న రూ.85.20 లక్షలను ఫ్రీజ్ చేశారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ సిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ సూచించారు.

## మోహన్ భగవత్ కార్యక్రమంపై హమ్దానీ వ్యతిరేకత

### మేయర్ తీరుపై మండిపడ్డ అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్

**న్యూయార్క్,ఆగస్టు 26 (ప్రజావినికిడి):** న్యూయార్క్‌లో జరగనున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కార్యక్రమంపై ఆ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. మమ్దానీ వైఖరిపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ తీవ్రంగా స్పందించారు. మమ్దానీ, ఆయనతో ఉన్నవారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆగస్టు 29న జరగనున్న కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించనున్నారు. అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అమెరికన్ హిందూ సమాజాన్ని ఒకతాటి పైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు



పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంపై న్యూయార్క్ నగర మేయర్ మమ్దానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా ఇప్పటివరకు బహుళత్వం, లౌకిక విలువలు, ప్రతి ఒక్కరికీ స్థానం ఉన్న దేశంగా ఉందని, ఇలాంటి విలువలకు భిన్నంగా ఒక వర్గాన్ని వెలివేసే ధోరణి పెరగడం తనకు ఆందోళన కలిగిస్తోందని మమ్దానీ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించనున్న కార్యక్రమాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యితే ఇది ప్రైవేట్ కార్యక్రమం కావడంతో దాన్ని రద్దు చేసే చట్టపరమైన అధికారం తనకు ఉందో లేదో తెలియదని స్పష్టం చేశారు.
ర్ఎస్ఎస్ కార్యక్రమాన్ని వ్యతిరేకించిన మమ్దానీపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ విమర్శలు గుప్పించారు. మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారు కావాలంటే డబ్బు సమీకరించి తమ సొంత ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు. మోదీ వ్యతిరేకతతో మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న కార్యక్రమం తనకు నచ్చిందని, భారత్‌లో మత స్వేచ్ఛపై అర్థవంతమైన చర్చ జరగాలని ఆశిస్తున్నట్లు మిల్బెన్ తెలిపారు.

### ఏఈ కుటుంబం ఆత్మహత్య కేసులో బిగ్ ట్విస్ట్..

## సాదిక్ తల్లి సంచలన వ్యాఖ్యలు

**తమ కుమారుడు నిర్దోషి అంటూ మీడియా ముందుకు వచ్చిన సాదిక్ తల్లి**

**సౌజన్యనే తమ ఇంటికి వచ్చి పెళ్లి ప్రస్తావన తెచ్చిందని వెల్లడి**

**జగదీశ్ మృతితో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ**

**ఆస్తుల ఆరోపణలను ఖండిస్తూ పోలీసులకు ఆధారాలు సమర్పించామన్న నూర్జహాన్**

**ఆగస్టు 26 (ప్రజావినికిడి):**
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో ఊహించని మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రైఫిల్ షూటింగ్ కోచ్ సాదిక్ ఖాన్ తల్లి నూర్జహాన్ బుధవారం తొలిసారిగా మీడియా ముందుకు వచ్చి కీలక విషయాలు వెల్లడించారు. తన కుమారుడి వేధింపుల వల్లే నూకరాజు కుటుంబం ఆత్మహత్య చేసుకుందన్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. అసలు కథ



వేరే ఉందని, సౌజన్యనే తన కుమారుడిని వివాహం చేసుకోవాలని కోరిందని ఆమె తెలిపారు.కాకినాడ జిల్లాలో మీడియాతో మాట్లాడిన నూర్జహాన్, ఈ కేసుకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు చెప్పారు. "సౌజన్య రెండుసార్లు మా ఇంటికి వచ్చింది. సాదిక్‌ను పెళ్లి చేసుకుంటానని చెప్పింది. కానీ మేము ఆ ప్రతిపాదనను నిరాకరించాం. ఒకవేళ జగదీశ్వర్ రెడ్డితో వివాహం జరగకపోయి ఉంటే, సౌజన్యను సాదిక్‌కే ఇచ్చి పెళ్లి చేసేవాడ్నని నూకరాజే స్వయంగా మాతో అన్నారు" అని నూర్జహాన్ వివరించారు. సౌజన్య భర్త జగదీశ్వర్ రెడ్డి మృతితో తన కుమారుడికి ఎలాంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. పైగా, ఈ ఏడాది ఫిబ్రవరి 14న సౌజన్య ఫోన్ చేసి పిలవగా వెళ్లిన సాదిక్‌పై జగదీశ్వర్ రెడ్డి, అతని మనుషులు దాడి చేసి, కత్తితో బెదిరించారని ఆరోపించారు.భర్త సరిగా చూసుకోకపోవడం వల్లే సౌజన్య తన కుమారుడితో సంబంధం కొనసాగించిందని నూర్జహాన్ అన్నారు. సౌజన్య కుమారుడు రియాన్ష్. సాదిక్‌ను 'అబ్బు' అని, సొంత తండ్రిని 'ఇడియట్' అని పిలిచేవాడని ఆమె చెప్పడం గమనార్హం. ఫోన్‌లో సాదిక్ చెప్పే కథలు వింటూ ఆ బాలుడు నిద్రపోయేవాడని తెలిపారు. సౌజన్య తమను తెలుగు ఖురాన్, బురఖా కావాలని అడిగినట్లు కూడా ఆమె వెల్లడించారు.ఆత్మహత్య చేసుకున్న రోజు సాయంత్రం 5:30 గంటలకు సౌజన్య ఫోన్ చేసి రమ్మని పిలిచిందని, అయితే కేరళలో విద్యార్థుల కార్యక్రమానికి వెళ్లాల్సి ఉండటంతో సాదిక్ తన అకాడమీకి వెళ్లాడని నూర్జహాన్ తెలిపారు. నూకరాజు కుటుంబానికి చెందిన ఆస్తులు గానీ, బంగారం గానీ తమ వద్ద లేవని, తమ బ్యాంకు పాస్‌బుక్‌లు, ఆధార్ కార్డులను పోలీసులకు అప్పగించామని ఆమె స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌ను అన్యమత ప్రదేశ్‌గా మార్చారు

**సాదిక్ లాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి -లవ్‌జిహాద్‌కు బలవుతున్న మహిళలు, యువతులు**

**వారందరికి బిజెపి అండగా ఉండి పోరాడుతుంది -టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరిక**

**తిరుపతి,ఆగస్టు 26 (ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్‌ను అన్యమత ప్రదేశ్‌గా మార్చారని, సాదిక్ లాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాల్సి ఉందని,..లవ్‌జిహాద్‌కు బలవుతున్న మహిళలు, యువతులకు బిజెపి అండగా ఉండి పోరాడుతుందని టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో.. అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అన్యమత ప్రదేశ్‌గా మార్చారంటూ దుయ్యబట్టారు. హిందూ దేవాలయాలు, దేవతల పై దాడులు చేసి విగ్రహాల చేతులు నరికివేశారని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని ఎవరైనా నాశనం చేయాలని చూస్తే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు బీజేపీ కంకణబద్ధమై ఉందన్నారు. విజయసాయిరెడ్డి ఆరోజు వైసీపీ ప్రభుత్వంలో ఉన్నప్పుడే సనాతన ధర్మంపై మాట్లాడి ఉంటే బాగుండేదని భానుప్రకాశ్



అభిప్రాయపడ్డారు. అన్యాయం జరిగినప్పుడే మాట్లాడాలని.. అప్పుడే ఆ నిజాయితీకి గుర్తింపు ఉంటుందన్నారు. బయటికి వచ్చిన తర్వాత మాట్లాడితే దానికి విలువ తగ్గుతుందని చెప్పుకొచ్చారు. కాకినాడలో సౌజన్య 'లవ్ జిహాద్' ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని తెలిపారు. హిందూ సమాజానికి తామున్నామని భరోసా ఇస్తున్నామని అన్నారు. దేశంలో కొన్ని వేల మంది యువతులు, మహిళలు 'లవ్ జిహాద్'కు బలైపోతున్నారని వ్యాఖ్యానించారు. సాదిక్ లాంటి దర్మార్గుల వెనుక కర్త, కర్మ, క్రియ ఎవరో గుర్తించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సాదిక్ కుట్రపై లోతుగా విచారణ జరిపి, శిక్షించాలని ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఉన్న సాదిక్ లాంటి వెధవవలు, దుర్మార్గులు, నీచులను గుర్తించాలని భాను ప్రకాశ్ కోరారు. బాధితులు ఏక్షణంలోనైనా సహాయం కోసం సంప్రదించేలా ప్రభుత్వమే 'టోల్ ఫ్రీ' నంబర్ ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేవరకు వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసుల రక్షణ కూడా బాధితులకు ఏర్పాటు చేస్తామన్నారు. దీనిపై ఏపీ డీజీపీ ప్రత్యేకంగా దృష్టి సారించాలని భాను ప్రకాశ్ రెడ్డి కోరారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# జైస్వాల్‌నే కాదు వైభవ్‌ని కూడా శిక్షించాల్సిందే..



టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్

కొలంబోలో జరుగుతున్న 2వ టెస్ట్ తొలి రోజు టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్, అసిత ఫెర్నాండో మధ్య జరిగిన వాగ్వాదం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్ 17వ ఓవర్లో ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత జైస్వాల్ అతడి వైపు వెళ్లగా ఇద్దరి మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది.

ఈ క్రమంలో ఫెర్నాండో తన తలను జైస్వాల్ వైపు కదిలించాడు. జైస్వాల్ కూడా ముందుకు వంగడంతో ఇద్దరి తలలు తాకాయి. ఘటనపై ఐసీసీ చర్యలు తీసుకుని ఇద్దరికీ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. ఒక్కొక్కరికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మంజ్రేకర్ మాత్రం ఈ శిక్ష సరిపోదని అభిప్రాయపడ్డారు. మైదానంలో శారీరకంగా తాకడం వంటి ఘటనలకు కఠినమైన చర్యలు అవసరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన గత ఘటనను మంజ్రేకర్ ప్రస్తావించారు. ఈ ఏడాది జరిగిన ఏ జట్ల ట్రై-సిరీస్‌లో భారత్ ఏ తరపున ఆడిన వైభవ్.. శ్రీలంక ఏ ఆటగాళ్లతో ఘర్షణకు దిగిన ఘటనను ఆయన గుర్తుచేశారు. ఐసీసీ, బీసీసీఐ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంజ్రేకర్ కోరారు. యువ ఆటగాళ్లకు ఇటువంటి ప్రవర్తనను ఉపేక్షించడం సరైన సందేశం కాదని ఆయన పేర్కొన్నారు. ఎక్స్‌లో మంజ్రేకర్ స్పందిస్తూ ఐసీసీ, బీసీసీఐని ఉద్దేశించి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. "వైభవ్ ఫర్ ఇండియా ఏ ఇటీవల.. ఇప్పుడు జైస్వాల్.. ఇలాంటి ప్రవర్తన నుంచి తప్పించుకునేలా చేస్తే, అదే ప్రవర్తనను మళ్లీ చేయడానికి వారికి అలవాటు పడేలా చేసినట్టే" అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు క్రీడకు మంచిది కాదని, ఆటగాళ్ల భవిష్యత్తుపైనా ప్రభావం చూపొచ్చని మంజ్రేకర్ అభిప్రాయపడ్డారు. శారీరక ఘర్షణలు జరిగినప్పుడు కఠినమైన శిక్షలు ఉండాలని ఆయన సూచించాడు. రెండో రోజు ఆట ప్రారంభానికి ముందు జైస్వాల్ తన చర్యను సమర్థించుకున్నాడు. "అతను ఏం అన్నాడో మీకు తెలియకపోతే తీర్పు ఇవ్వొద్దు. ఎవరైనా హద్దు దాటితే వారికి తెలియజేయాలి. ఇది భారత్.. మేం పోరాడతాం, సమాధానం ఇస్తాం" అని చెప్పుకొచ్చాడు. జైస్వాల్, ఫెర్నాండోలకు జరిమానాతో పాటు డీమెరిట్ పాయింట్లు పడినా, మంజ్రేకర్ మాత్రం మరింత కఠిన చర్యల అవసరాన్ని ముందుకు తెచ్చారు. వైభవ్ సూర్యవంశీ ఘటనను కలిపి చూస్తే, యువ ఆటగాళ్ల ప్రవర్తనపై క్రికెట్ బోర్డులు ఎలాంటి సందేశం ఇవ్వాలన్న ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది.

# ఆసియా గేమ్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల

**● సెప్టెంబర్ 18న టీమ్ఇండియా మహిళలు మొదటి మ్యాచ్**



2026 ఆసియా గేమ్స్ నుంచి అదిరే అప్డేట్ వచ్చింది. జపాన్ వేదికగా జరగనున్న ఈ గేమ్స్?లో క్రికెట్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ముందుగా మహిళల జట్ల మధ్య పోటీలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత పురుషుల కాంపిటీషన్ ఉండనుంది. ఈ మ్యాచ్‌లన్నింటినీ జపాన్‌లోని కొరోగి అథ్లెటిక్ పార్క్‌లో నిర్వహించనున్నారు. మహిళల క్రికెట్ పోటీల్లో భారత్, శ్రీలంక, జపాన్, మలేసియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, థాయ్‌లాండ్ జట్లు పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్‌లు సెప్టెంబర్ 17న షురూ కానుండగా, టీమ్ఇండియా మహిళలు తమ మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 18న ఆడనుంది. ఈ మ్యాచ్ జపాన్‌తో జరగనుంది.ఆ తర్వాత 20, 22 తేదీల్లోనే సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 22న జరుగుతుంది, అలాగే కాంస్య పతక పోరు కూడా అదే రోజు ఉంటుంది. ఈ పోటీల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. గత సీజన్‌లో గోల్డ్ మెడల్ సాధించిన టీమ్ఇండియా మరోసారి అదే ప్రదర్శనను రిపీట్ చేయాలని ఆశిస్తోంది. పురుషుల క్రికెట్ పోటీల్లో భారత్‌తోపాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు టోర్నమెంట్‌లో నేరుగా అర్హత సాధించాయి. ఈ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్స్ ఆడుతాయి. మరోవైపు, ఆఫ్ఘానిస్థాన్, జపాన్, నేపాల్ టీమ్స్‌ను 'గ్రూప్ -సీ'లో ఉంచారు. హాంకాంగ్, చైనా, మలేసియా, ఒమన్ జట్లను 'గ్రూప్ డీ'లో చేర్చారు. ఈ గ్రూపులలో విజేతలుగా నిలిచిన జట్లు, క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న జట్లతో తలపడతాయి. గ్రూప్ స్టేజ్‌లో ఓడిపోయిన జట్లు పోటీ నుంచి నిష్క్రమిస్తాయి. ఇక పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24న ప్రారంభమవుతాయి. ముందుగా గ్రూప్ ఏ, గ్రూప్ బీలోని జట్లు పోటీపడతాయి. ఆ తర్వాత భారత 28న తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే అది క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కాబట్టి ప్రత్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. అయితే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమ్ఇండియా ఈ పోటీలో ఆడనుంది. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

# టాప్ లేపిన మిచెల్ స్టార్క్, రిషభ్ పంత్!

**● ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల**

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ దుమ్మురేపాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను వెనక్కినెట్టి మిచెల్ స్టార్క్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మిచెల్ స్టార్క్ 872 పాయింట్లతో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. జస్‌ప్రీత్ బుమ్రా(862), మ్యాట్ హెన్రీ(861) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్(807) ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని నాలుగో స్థానంలో నిలిచాడు. బంగ్లాదేశ్‌తో ఇటీవల ముగిసిన రెండు టెస్టుల సిరీస్‌లో మిచెల్ స్టార్క్ నిప్పులు చెరిగాడు. రెండో టెస్ట్‌లో 10 వికెట్లు పడగొట్టిన స్టార్క్.. రెండు స్థానాలు ఎగబాకి బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. మిచెల్ స్టార్క్ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో భారత్ ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఫస్ట్ బాల్‌కే మిచెల్ స్టార్క్ వికెట్ పడగొట్టాడు. బ్యాటింగ్ విభాగంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ తమ ర్యాంకులను మెరుగుపర్చుకున్నారు. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌లో ఈ ఇద్దరూ మెరుగైన ప్రదర్శన చేశారు. రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ తృటిలో శతకాన్ని చేజార్చుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రదర్శనతో రిషభ్ పంత్(711) ఆరు స్థానాలు ఎగబాకి టాప్-10లోకి వచ్చి 8వ ర్యాంకు అందుకోగా.. కేఎల్ రాహుల్ ఐదు స్థానాలు మెరుగుపర్చుకొని 30వ స్థానంలో నిలిచాడు. మరోవైపు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయిన శుభ్‌మన్ గిల్(711)8వ స్థానానికి పడిపోయాడు. రెండు టెస్ట్‌ల్లో విఫలమైన యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు దిగజారాడు. ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్(874), జో రూట్(850), స్టీవ్ స్మిత్(840), ట్రావిస్ హెడ్(811), టెంబా బవుమా(775) టాప్-5 ర్యాంకుల్లో కొనసాగుతున్నారు. బెస్ట్ ఆల్‌రౌండర్‌గా రవీంద్ర జడేజా(428)తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. శ్రీలంకతో తొలి టెస్ట్‌లో జడేజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.



# గెలుపు ముంగిట భారత్!



**● తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 290**

**● ఫాలో ఆన్ ఆడుతున్న శ్రీలంక**

**● 16 పరుగుల ఆధిక్యంలో శ్రీలంక**


**● సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్**

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది. అయితే వర్షం ముప్పు పొంచి ఉండటం టీమిండియాను ఆందోళనకు గురిచేస్తోంది. వర్షం కరుణిస్తే విజయం భారత్ సొంతమవ్వనుంది. అంతకుముందు 265/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 89.4 ఓవర్లలో 290 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ సోనాల్ దినుషా(162 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 103) సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శ్రీలంక చివరి రెండు వికెట్లను అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ దక్కించుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ(3/52), మానవ్ సుతార్(3/85) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. ఓవర్‌నైట్ స్కోర్‌కు శ్రీలంక 25 పరుగులు మాత్రమే జోడించింది. ఈ టెస్ట్ విజయంపై ఫోకస్ పెట్టిన భారత్ వ్యూహాత్మకంగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించకుండా శ్రీలంకను ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే శ్రీలంకకు సిరాజ్ గట్టి షాకిచ్చాడు. లాహిరు ఉడానా(3)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పసిందు సూర్యబండార, కామిల్ మిశ్రా ఆచితూచి ఆడారు. 58 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జడేజా విడదీసాడు. కామిల్ మిశ్రా(32)ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి కామిందు మెండిస్ రాగా.. శ్రీలంక 83/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. సెకండ్ సెషన్‌లో శ్రీలంక ఆధిపత్యం చెలాయించింది. సూర్య బండార, కామిందు మెండీస్ ఆచితూచి ఆడారు. ఈ ఇద్దరూ సాధికారికంగా బ్యాటింగ్ చేస్తూ..భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. పసిందు సూర్యబండార 78 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. కామిందు మెండీస్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. 115 పరుగుల భారీ భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. శుభ్‌మన్ గిల్ స్టన్నింగ్ క్యాచ్‌తో కామిందు మెండీస్‌ను పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో ప్రసిధ్ కృష్ణ మ్యాచ్‌ను భారత్‌వైపు తిప్పాడు. కెప్టెన్ ధనంజయ డిసిల్వా క్రీజులోకి రాగా.. శ్రీలంక 199/3 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్‌లో భారత బౌలర్లు నిప్పులు చెరిగారు. ఆచితూచి ఆడిన ధనంజయ డిసిల్వా(23)తో పాటు సెంచరీ దిశగా సాగిన పసిందు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92)ను మానవ్ సుతార్ వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే నిరోషన్ డిక్‌వెల్లాను సరాన్ష్ జైన్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. సోనాల్ దినుషా, కేశర నువాంత మరో వికెట్ పడకుండా నాలుగో రోజు ఆటను ముగించారు.

# సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చెమటోడుస్తున్న ప్లేయర్లు



టీమిండియా అభిమానులకు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. గాయాలు, రిహాబిలిటేషన్ కారణంగా జట్టుకు దూరంగా ఉన్న టీమిండియా పరిమిత ఓవర్ల స్టార్ ఆటగాళ్లు తిరిగి పూర్తి ఫిట్‌నెస్ సాధించేందుకు కఠోరంగా శ్రమిస్తున్నారు. ప్రస్తుతం, భారత్, శ్రీలంక జట్ల మధ్య టెస్ట్ సిరీస్ జరుగుతుండగా.. మరోవైపు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్లేయర్లు వర్కౌట్లు చేస్తూ రీ-ఎంట్రీకి సిద్ధమవుతున్నారు. బెంగళూరులోని వర్కౌట్స్, ట్రైనింగ్ సెషన్లకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టగా.. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన గాయం నుంచి వేగంగా కోలుకుంటూ పునరావాస శిక్షణ పొందుతున్నాడు. విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, యంగ్ పేసర్ హర్షిత్ రాణా, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్, ఆల్‌రౌండర్ శివమ్ దూబే, స్పిన్నర్ రవి బిష్ణోయ్, సూర్యాంశ్ షెడ్గేలు ఒకే చోట తీవ్రంగా సాధన చేస్తున్నారు. ఈ ప్లేయర్ల ఫోకస్ అంతా రాబోయే ద్వైపాక్షిక సిరీస్‌లపైనే ఉంది. సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న 3 మ్యాచ్ ల టీ20 అంతర్జాతీయ సిరీస్ సమయానికి ఈ వైట్-బాల్ స్టార్లు పూర్తి ఫిట్నెస్ సాధించాలని చూస్తున్నారు. ఆ తర్వాత అక్టోబర్ లో వెస్టిండీస్ జట్టుతో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ కు ఈ కీలక ఆటగాళ్లందరూ భారత జట్టుకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇటీవల ఆటగాళ్లకు ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇవ్వడం, గాయాల నిర్వహణపై కొన్ని ఆరోపణలు తలెత్తిన నేపథ్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మీడియా సమావేశంలో మాట్లాడి క్లారిటీ ఇచ్చారు. ఎంపిక ప్రక్రియలో, ఆటగాళ్ల ఫిట్‌నెస్ నివేదికలలో పూర్తి పారదర్శకత ఉంటుందని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఒకవేళ ఆటగాడు మ్యాచ్ సమయానికి ఫిట్‌నెస్ నిరూపించుకోకపోతే మరికరిని ఎంపిక చేస్తారని అర్థం. తాము నిందలు వేసేందుకు ఇష్టపడమని.. ప్లేయర్లు కోలుకునే పురోగతిని ప్రతి దశలో పర్యవేక్షిస్తూ సెలెక్షన్ కమిటీకి నివేదిస్తామని వీవీఎస్ లక్ష్మణ్ పేర్కొన్నారు. మొత్తానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో స్టార్ ప్లేయర్ల కఠోర శ్రమ చూస్తుంటే.. త్వరలోనే భారత వైట్-బాల్ జట్టు పూర్తి బలంతో మైదానంలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది.





# గర్భంతోనూ జిమ్‌లో సమంత.

గర్భధారణ సమయంలో తన ఫిట్‌నెస్ రొటీన్ ఎలా మారిందో నటి సమంత వెల్లడించింది. జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఇన్నాళ్లూ శరీరాన్ని మరింతగా శ్రమ పెట్టేలా శిక్షణ తీసుకున్నానని.. ఇప్పుడు శరీరం చెప్పేది వినడం నేర్చుకుంటున్నానని తెలిపింది.
సమంత ఎన్నో ఏళ్లుగా శక్తిని పెంచే వ్యాయామాలు చేస్తున్నట్లు చెప్పింది. గర్భధారణ సమయంలోనూ వ్యాయామం కొనసాగించేందుకు వైద్యుడి అనుమతి తీసుకున్నానని తెలిపింది. తన ట్రైనర్‌కు గర్భధారణ సమయంలో వ్యాయామాలపై ప్రత్యేక శిక్షణ ఉందని వెల్లడించింది. తన శరీరం, గత అనుభవం, గర్భధారణ పరిస్థితికి తగ్గట్టుగా వర్కౌట్స్‌లో మార్పులు చేసినట్లు వివరించింది.
ప్రతి ఒక్కరి గర్భధారణ ఒకేలా ఉండదని సమంత చెప్పింది. తన వర్కౌట్స్‌ను ఇతరులు అనుసరించొద్దని సూచించింది. వ్యాయామం చేసే ముందు వైద్యుడిని సంప్రదించాలని.. నిపుణులైన ట్రైనర్ సాయం తీసుకోవాలని కోరింది..తాను పంచుకున్న వీడియోలో ఛాతీకి సంబంధించిన వ్యాయామం చేసింది. అయితే గతంలోలా ఎక్కువ బరువు ఎత్తడంపై కాకుండా.. శరీరం ఇచ్చే సంకేతాలను గమనించడంపైనే ఇప్పుడు దృష్టి పెట్టినట్లు చెప్పింది. కొన్ని రోజులు వ్యాయామాన్ని తగ్గిస్తున్నానని తెలిపింది.
కొన్ని రోజులైతే వర్కౌట్ మొత్తం నేలపై పడుకోవడంతోనే పూర్తవుతోందని సమంత సరదాగా వ్యాఖ్యానించింది. ఇన్నేళ్లుగా తన శరీరాన్ని మరింత పని చేయడానికి సిద్ధం చేశానని.. ఇప్పుడు తక్కువ పని చేయమని శరీరం అడిగినప్పుడు దాన్ని గౌరవించడం నేర్చుకుంటున్నానని పేర్కొంది.
చిన్న ప్రాణాన్ని మోస్తున్న సమయంలో లక్ష్యాలు కూడా మారిపోతాయని సమంత అభిప్రాయపడింది. తన శరీరం ఇప్పటివరకు చేసిన పనుల్లో ఇదే అత్యంత బలమైన పని కావచ్చని పేర్కొంది. సమంత 2026 జూన్‌లో తన గర్భధారణ విషయాన్ని బహిరంగంగా వెల్లడించింది. భర్త రాజ్ నిడిమోరుతో కలిసి తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నట్లు ప్రకటించింది.

# ‘టాక్సిక్’ దూకుడు..

## మధ్యాహ్నానికే ‘ధురంధర్‘ను దాటేసిన యశ్ మూవీ

యశ్ నటించిన ‘టాక్సిక్’కు ఆరంభంలో ఎదురైన విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ నేడు బాక్సాఫీసు ప్రభంజనానికి ఏమాత్రం అడ్డుకాలేదు. బుధవారం ఉదయం నుంచే సినిమా థియేటర్ల వద్ద సందడి కనిపించింది. మధ్యాహ్నానికి ముందే రణ్‌వీర్ సింగ్ ‘ధురంధర్’ తొలిరోజు భారత్‌లో నెట్ వసూళ్లను ‘టాక్సిక్’ దాటేసింది.
ఓనం సెలవును టార్గెట్ చేస్తూ ‘టాక్సిక్’ ప్రేక్షకుల ముందుకొచ్చింది. సినిమా హింస, రొమాంటిక్ సన్నివేశాలపై విడుదలకు ముందు చర్చ జరిగినా ప్రేక్షకుల స్పందన మాత్రం బలంగా కనిపించింది. ఉదయం షోలకే పలు ప్రాంతాల్లో థియేటర్లు కళకళలాడాయి.
‘సాక్‌నిల్క్’ లెక్కల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.40 గంటలకు ‘టాక్సిక్’ ఇండియా నెట్ వసూళ్లు రూ.31.76 కోట్లకు చేరాయి. 9,003 షోల ద్వారా ఈ మొత్తం వచ్చింది. ఇండియా గ్రాస్ రూ.37.48 కోట్లుగా నమోదైంది.
కన్నడ 2డీ వెర్షన్ 77.69 శాతం ఆక్యుపెన్సీతో ముందుంది. తెలుగు వెర్షన్ 57.08 శాతం, తమిళం 45.25 శాతం, మలయాళం 40.13 శాతం, హిందీ




37.85 శాతం ఆక్యుపెన్సీ నమోదు చేశాయి.
రణ్‌వీర్ సింగ్ నటించిన ‘ధురంధర్’ తొలిరోజు ఇండియాలో రూ.28.60 కోట్ల నెట్, రూ.33.60 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ‘టాక్సిక్’ ఉదయం షోలతోనే ఆ మార్కును అధిగమించింది.
యశ్ ‘కేజీఎఫ్: చాప్టర్ 2’ తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.100-120 కోట్ల వసూళ్లు సాధించొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఆ స్థాయికి చేరితే అతిపెద్ద ఇండియన్ ఓపెనర్లలో ఒకటిగా నిలుస్తుంది. రూ.100 కోట్ల మార్కును దాటితే ‘కేజీఎఫ్: చాప్టర్ 2’ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో కన్నడ చిత్రంగా నిలుస్తుంది.


# యంగ్ హీరోల కొత్త ట్రెండ్‌లోకి కార్తికేయ!



టాలీవుడ్‌లో హీరోలు కేవలం యాక్టింగ్‌కే రిమితం కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంటి విభాగాల్లోనూ తమదైన ముద్ర వేయాలని చూస్తున్న ట్రెండ్ క్రమంగా బలపడుతోంది. ఒకప్పుడు హీరోగా కెరీర్‌లో సెటిలైన తర్వాతే డైరెక్షన్ వైపు అడుగులు పడేవి. కానీ ఇప్పుడు యంగ్ హీరోలు తమకు నచ్చిన కథలను తామే చెప్పాలనే ఆలోచనతో కెమెరా వెనక్కి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ మారుతున్న ట్రెండ్‌లో ఇప్పుడు కార్తికేయ కూడా చేరబోతున్నారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కార్తికేయ, ఇకపై కేవలం హీరోగా మాత్రమే కాకుండా సినిమా మేకింగ్‌లోని ఇతర విభాగాలపైనా దృష్టి పెట్టబోతున్నారనే డిస్కషన్ మొదలైంది. ముఖ్యంగా కథను సెలెక్ట్ చేసుకోవడం నుంచి దాన్ని తెరపైకి తీసుకురావడం వరకు మొత్తం క్రియేటివ్ రెస్పాన్సిబులిటీ తీసుకోవాలనే ఆలోచన యంగ్ హీరోల్లో పెరుగుతున్న నేపథ్యంలో కార్తికేయ డెసిషన్ కూడా అదే దిశలో కనిపిస్తోంది. ఇప్పటికే టాలీవుడ్‌లో నటుల నుంచి డైరెక్టర్లుగా మారిన ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఎన్టీఆర్, కృష్ణ, విజయ నిర్మల వంటి దిగ్గజాల నుంచి అవసరాల శ్రీనివాస్, విశ్వక్‌సేన్ వంటి సమకాలీన నటుల వరకు పలువురు యాక్టింగ్‌తో పాటు దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టారు. అయితే ప్రస్తుత తరం హీరోలలో ఈ ఆలోచనకు మరో కొత్త కోణం కనిపిస్తోంది. తమ మార్కెట్‌కు తగ్గ కథ కోసం ఎదురు చూడటం కంటే, తమకు నమ్మకం ఉన్న కథను తామే డెవలప్ చేసి ఆడియన్స్ ముందుకు తీసుకురావాలనే ప్రయత్నం పెరుగుతోంది. దీనికి మరిన్ని ఎగ్జాంపుల్స్ కూడా కనిపిస్తున్నాయి. ఆల్రెడీ కిరణ్ అబ్బవరం డైరెక్టర్ గా మారి సినిమా చేస్తుండగా, ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కూడా ఇదే బాటలో వెళ్తూ, తన స్వీయ దర్శకత్వంలో నటిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాల నటనా ప్రయాణం తర్వాత రామ్ డైరెక్షన్ లోకి అడుగుపెడుతున్నారు. యాక్టర్ గా సంపాదించిన ఎక్స్‌పీరియెన్స్‌ను ఇప్పుడు డైరెక్టర్ గా ఉపయోగించుకోవాలనే ప్రయత్నం ఈ మారుతున్న ఆలోచనా విధానానికి అద్దం పడుతోంది.

# కృతి సనన్ డ్రెస్‌పై దుమారం..

## రాఖీ యాడ్ ను వెనక్కి తీసుకున్న జ్యువెల్లరీ బ్రాండ్



ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ ‘జీవ‘ తన రక్షాబంధన్ వాణిజ్య ప్రకటనను అన్ని మీడియా వేదికల నుంచి ఉపసంహరించుకుంది. బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన ఈ యాడ్‌లో ఆమె ధరించిన దుస్తులు, ప్రచార కాన్సెప్ట్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ వివాదంపై ‘జీవ‘ బుధవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది.
భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని సంస్థ పేర్కొంది. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడంతో పాటు, పెంపుడు జంతువులతోనూ ఆ అనుబంధాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ ప్రచారాన్ని రూపొందించినట్లు వివరించింది. అయితే, ఇది అనుకోకుండా కొందరి మనోభావాలను దెబ్బతీసిందని అంగీకరించింది. అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ సదరు ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది.సుమారు 36 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో కృతి సనన్, బ్రాలెట్ తరహా బ్లౌజ్‌తో కూడిన ఇండో-వెస్ట్రన్ దుస్తుల్లో కనిపించారు. తన సోదరుడికి, ఒక పెంపుడు శునకానికి ఆమె రాఖీ కడుతున్నట్లు అందులో చూపించారు. ఆమె వస్త్రధారణతో పాటు, రక్షాబంధన్ సంప్రదాయంలో పెంపుడు జంతువును భాగం చేయడంపై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.ఈ ప్రకటనపై నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శలు గుప్పించారు. ‘లోదుస్తులు ధరించి సోదరుడికి రాఖీ కడతారా?‘ అని ప్రశ్నిస్తూ, ఇది ఉద్దేశపూర్వకంగా అసభ్యంగా ఉందని వ్యాఖ్యానించారు. నెటిజన్ల నుంచి కూడా పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో, సదరు జ్యువెల్లరీ బ్రాండ్ ఈ ప్రకటనను వెనక్కి తీసుకుంది.



# నా అంత సాధించాక మాట్లాడండి..

## శత్రువులకు క్వీన్ మాస్ వార్నింగ్!

నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తనపై విమర్శలు గుప్పిస్తున్న పలువురు బాలీవుడ్ ప్రముఖులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం స్టిల్ ఫోటోగ్రాఫర్లతో మాట్లాడిన కంగన .. కెరీర్‌లో ఎలాంటి విజయం సాధించని వారు తనకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. గత కొన్ని నెలలుగా తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తోటి నటీనటులు, ప్రముఖులకు గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆశుతోష్ రాణా, సోనూ సూద్, రాఖీ సావంత్, తాప్సీ పన్నులను పేరుపేరునా ప్రస్తావిస్తూ కంగనా అసహనం వ్యక్తం చేశారు. నన్ను కుక్కలా మొరుగుతానని ఆశుతోష్ రాణా అంటారు. ఎలా నడుచుకోవాలో నేర్చుకోవాలని సోనూ సూద్ సలహాలు ఇస్తారు. రాఖీ సావంత్ నా వ్యక్తిత్వాన్ని ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తుంది. ఇక తాప్సీ పన్ను అయితే నా తల్లిదండ్రులు.. నా పెంపకం.. నా నేపథ్యాన్ని వరుసగా అవమానిస్తూనే ఉంది! అని కంగనా మండిపడ్డారు తమ కెరీర్‌లో తాను సాధించిన విజయంలో కనీసం 1 శాతం కూడా సాధించలేని వారి ఉచిత సలహాలు వినేందుకు తాను సిద్ధంగా లేనని కంగనా స్పష్టం చేశారు. నా లైఫ్‌లో నేను సాధించిన విజయంలో ఒక శాతం కూడా సాధించని వారి జ్ఞానాన్ని నేను వినను. పరిశ్రమలో విఫలమై.. ఆదరణ లేని కొందరు వ్యక్తులు ఎప్పుడూ నన్ను తిడుతూనే ఉంటారు. వారు మీడియా దృష్టిని ఆకర్షించడానికే ఇదంతా చేస్తున్నారు. ముందు నా స్థాయికి ఎదగండి.. ఆ తర్వాత మాట్లాడండి. నాకంటే ఎక్కువ విజయం సాధించిన వారు చెబితేనే నేను వింటాను.. ఇక సహించేది లేదు! అని వ్యాఖ్యానించారు.జెన్ జెడ్ .జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనలపై కంగనా చేసిన కామెంట్లు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కొంతమంది యువకులను, మహిళలను -జనరేషన్ గట్టర్- అని కంగనా సంబోధించడాన్ని సోనూ సూద్ తప్పుపట్టారు. అదేవిధంగా తాప్సీతోనూ కంగనకు పాత విభేదాలు మళ్లీ మొదలయ్యాయి. గతంలో 2014లోనే భారత్‌కు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని కంగనా అన్న మాటలపై రాఖీ సావంత్ పంచ్ లు విసిరారు.

# గోల్డెన్ గ్లోబ్ అవార్డును పగలగొట్టి అబద్ధం చెప్పా: ఇయాన్ మెక్‌కెల్లెన్



దిగ్గజ నటుడు సర్ ఇయాన్ మెక్‌కెల్లెన్ తన కెరీర్‌లో అందుకున్న ఏకైక గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు సంబంధించి తాను చెప్పిన ఒక అబద్ధాన్ని తాజాగా వెల్లడించారు. ప్రమాదవశాత్తు ఆ పురస్కారం మెమొంటో విరిగిపోవడంతో, అది కనిపించడం లేదని నిర్వాహకులకు అబద్ధం చెప్పినట్లు ఆయన అంగీకరించారు. 1997లో “రస్పుటిన్: డార్క్ సర్వెంట్ ఆఫ్ డెస్టినీ“ చిత్రంలో అద్భుత నటనకు గానూ మెక్‌కెల్లెన్ ఉత్తమ సహాయ నటుడిగా గోల్డెన్ గ్లోబ్ అవార్డును దక్కించుకున్నారు. త్వరలో ప్రసారం కానున్న ‘టీ విత్ జూడీ డెంజ్ ఫీచరింగ్ సర్ ఇయాన్ మెక్‌కెల్లెన్‘ అనే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ ఆసక్తికర సంఘటనను గుర్తుచేసుకున్నారు. దీనికి సంబంధించిన ఒక వీడియో క్లిప్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.“ఆ గోల్డెన్ గ్లోబ్ ప్రతిమను ఎలా తయారు చేశారో తెలుసుకోవాలనే కుతూహలంతో దాని కింద ఉన్న ఒక స్క్రూను విప్పాను. వెంటనే ఆ పురస్కారం ముక్కలైపోయింది. దాన్ని నేను తిరిగి అమర్చలేకపోయాను. అదే సమయంలో నా పేరును ఆ ప్రతిమపై చెక్కడం కోసం దానిని తిరిగి పంపాలని నిర్వాహకులు కోరారు. దాంతో అది కనిపించడం లేదని వారికి అబద్ధం చెప్పాల్సి వచ్చింది“ అని మెక్‌కెల్లన్ వివరించారు.మెక్‌కెల్లెన్ తన సుదీర్ఘ కెరీర్‌లో అందుకున్న ఏకైక గోల్డెన్ గ్లోబ్ పురస్కారం ఇదే కావడం విశేషం. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మరో ప్రముఖ నటి డేమ్ జూడీ డెంజ్ కూడా తన ఆస్కార్ అవార్డుకు సంబంధించిన ఒక పొరపాటును పంచుకున్నారు. స్కై ఆర్ట్స్ ఛానల్‌లో ఈ కార్యక్రమం త్వరలో ప్రసారం కానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613